www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:28,బుధవారం, 15.11. 2023



## అమిత్ షా టూర్‌లో మార్పులు

ఈ నెల 18న రాష్ట్రానికి రాక

..మిగతా 2 లో



# కేసీఆర్ ఫ్యామిలీ పవర్ కట్ చేస్తం

- ఈ అసెంబ్లీ ఎన్నికలు ఎంతో ప్రత్యేకం
- దొర కాళ్ల కింద నలుగుతున్న తెలంగాణ
- ప్రవళిక కుటుంబాన్ని బజారుకీడ్చారు
- విజయభేరి సభలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఫైర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ ఫ్యామిలీ.. కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, సంతోష్ ల పవర్ కట్ చేస్తం అన్నారు. వర్ధన్నపేటలో జరిగిన 'కాంగ్రెస్ విజయభేరి యాత్ర' లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కాదని, ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ 'ఎవడిపాలైంది, ఇప్పుడు ఎవడేలుతున్నడు' అని ప్రశ్నించారు. ల్యాండ్ పూలింగ్‌పేరుతో భూములు గుంజుకున్న వ్యక్తి ఇక్కడి ఎమ్మెల్యే, అదేమని ప్రశ్నించిన వారిని పోలీస్ బూటు కాలితో తన్నించిన వ్యక్తి అరూరి రమేశ్‌అని గుర్తు చేశారు.



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ఎన్నికలు వస్తున్నాయనే ల్యాండ్ పూలింగ్ జీవోను తాత్కాలికంగా ఆపేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చెప్పిండు. కానీ కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి కాకముందే 'మేడిగడ్డ కుంగింది, అన్నారం పగిలింది.. సుందిళ్లకు దిక్కులేదు' అని బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. లక్ష కోట్లు దిగమింగి పేక మేడలు కట్టిండు. బుద్ధి ఉన్నవాడు ఎవడైనా ఇసుకపై బ్యారేజీ కడతాడా? అని కేసీఆర్ ను నిలదీశారు. నిజంగా ప్రమాదంతోనే ప్రాజెక్టు కూలితే.. ప్రజలకు ఎందుకు చూపించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్లీ ఓట్లు వేసి బీఆరెస్ ను గెలిపిస్తే ఆ జీవోనే మీ మెడ మీద కత్తిగా మారి వేలాడుతుంది. స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం తెలంగాణ తెచ్చుకున్నం. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ దొర కాళ్ల కింద నలిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**గజ్వేల్‌లో లో కేసీఆర్ గడీ!**

గజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వందల ఎకరాలతో గడీని నిర్మించుకుండని రేవంత్ రెడ్డి ఆరోపించారు. జన్వాడలో 100 ఎకరాలలో కోట్లు ఖర్చు పెట్టి కేటీఆర్ ఒక గడీని కట్టుకున్నారు. కానీ ధనిక రాష్ట్రంలో ప్రతీనెలా మొదటి తారీఖు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు.. కాంగ్రెస్ రాగానే కేసీఆర్, కేటీఆర్, హరీష్, సంతోష్, దయాకర్ రావు, కవిత రావు ల కరెంట్ ఊడగొడుతం అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ రాగానే.. కేసీఆర్ మీ మోటర్లు కాలుతాయ్, మీ ట్రాన్స్ఫార్మర్స్ పేలుతాయ్ అంటూ హెచ్చరించారు.

చదువురాని దయాకర్ కేసీఆర్ చుట్టం అనే ఒక్క అర్హతతో మంత్రి అయిండని విమర్శించారు. ఈ ఎన్నికలు పోలీసులు దొంగల మధ్య జరుగుతున్న ఎన్నికలు అని, మీరు ఎవరివైపు ఉంటారో తేల్చుకోండి అని ప్రజలకు రేవంత్ రెడ్డి సూచించారు. వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో

..మిగతా 2 లో



# యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో బతుకులు మారినయా?

- బీఆర్ఎస్ పుట్టిందే 'తెలంగాణ' కోసం..
- ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచన చేయాలె
- రైతు బంధు ఉండాలంటే 'కారు'గుర్తుకు ఓటెయ్యాలి
- 10 హెచ్‌పీ మోటార్లను రేవంత్ రెడ్డి కొనిస్తడా?
- కాంగ్రెసోళ్ల తియ్యటి మాటలను నమ్మి మోసపోవద్దు
- దళిత బంధు లాగే గిరిజన బంధు అమలు చేస్తాం
- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లయినా.. దేశంలో రావాల్సిన ప్రజాస్వామ్య పరిణతి ఇంకా రాలేదు. పోటీలో నిలిచిన అభ్యర్థుల గుణగణాలు, వారి వెనుకున్న పార్టీల చరిత్ర, వైఖరులను చూసి ఓటేయాలని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసమని చెప్పారు. ఓటు వేసే ముందు ప్రజలు అన్నీ ఆలోచించి వేయాలని, నిజా నిజాలు గమనించి, రాష్ట్ర భవిష్యత్ కు ఏది మంచిదో ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

**కాంగ్రెస్ గెలిస్తే ఉన్నది గూడా మాయమే..**

'మేం రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నం. రైతుబంధు ఇస్తున్నం. రైతుబీమా ఇస్తున్నం. కాంగ్రెస్ నాయకులేమో నోటికొచ్చింది మాట్లాడుతున్నరు. పీసీసీ మాజీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నడు. రైతుబంధు నిజంగా దుబారానేనా..? రైతుబంధు ఉండాల్నంటే మరి ఏం జెయ్యాలె..?

..మిగతా 2 లో



# కాంగ్రెస్, బీఆర్ఎస్‌ది పూటకో అవినీతి

- కేసీఆర్ అంటె ఆగడు.. పంటె లేవడు..
- పదేండ్లలో చేయనిది పది రోజుల్లో చేస్తారా?
- అధికారంలో ఉన్నోళ్లకు వంత పాడేది మజ్లిస్
- ఈ మూడు పార్టీల నాయకులు తోడు దొంగలు
- బీజేపీ నేత, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ను సీఎం చేస్తే అడుక్కునే పరిస్థితికి తెలంగాణను తీసుకొచ్చారని, బై ఎలక్షన్ వస్తే కుర్చీ అక్కడే వేసుకున్న కేసీఆర్ ఆ తర్వాత ముఖం చాటేశారని, ఇప్పుడు హెలికాప్టర్ వేసుకుని వేట కుక్కల్లాగా ఓట్లు అడుక్కుంటున్నారని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఘాటు విమర్శలు చేశారు. సోమాజిగూడలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అంటే కేసీఆర్ ఫ్యామిలీ అభివృద్ధి చెందగమే అని, కాంగ్రెస్.. గాంధీ ఫ్యామిలీ అభివృద్ధి మాత్రమేనని ఎద్దేవాచేశారు. కుటుంబ ప్రయోజనాల కోసం తప్పితే ఈరెండు పార్టీలు ప్రజల మంచి కోరదని ఆయన ఫైరయ్యారు. రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితితో బీఆర్ఎస్ సర్కార్ ఉందని ఆయన ధ్వజమెత్తారు. అంటే ఆగడు.. పంటే లేవని వ్యక్తి కేసీఆర్ అని

..మిగతా 2 లో



## కేటీఆర్‌తో అట్లుంటది మరి!

నీలోఫర్ కేఫ్‌లో ఐటీ మంత్రి సందడి..

..మిగతా 2 లో

## బలిదానమైన వారిలో సగం మాదిగలే..

- వారిని ఓట్ల కోసం వాడుకుంటున్నారు
- దళితులను మోసం చేసింది బీఆర్ఎస్
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణప్రసాద్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ కోసం బలిదానమైన 12వందల మందిలో సగం మందికి పైగా దళితులే ఉన్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్ తెలిపారు . మంగళవారం సోమాజిగూడలోని బీజేపీ మీడియా సెంటర్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముప్పై ఏళ్ళుగా చేస్తున్న పోరాటానికి న్యాయం జరుగుతుందనీ మాదిగలు ఎదురు చూస్తున్నారని అన్నారు . ప్రతి రాజకీయ పార్టీ మాదిగ ఓట్లను వాడుకుంటూ ద్రోహం చేస్తూ వచ్చాయని తెలిపారు . మోదీ ఇచ్చిన

..మిగతా 2 లో

# పూర్తయిన నామినేషన్ల పరిశీలన

## గజ్వేల్‌బరిలో 114 మంది..

## రాష్ట్ర వ్యాప్తంగా 2,898 నామినేషన్లకు ఆమోదం



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో.. నామినేషన్ల పరిశీలన ముగిసింది. ఈసీ ఈ వివరాలను మంగళవారం సాయంత్రం అధికారికంగా వెల్లడించింది. మొత్తం 4,798 మంది నామినేషన్లు దాఖలు కాగా.. 2,898 నామినేషన్‌లకు ఆమోదం లభించింది. అలాగే 606 తిరస్కరణకు గురయ్యాయి. ఈసీ షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో రేపటితో(నవంబర్ 15తో) నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. మధ్యాహ్నం 3గంటల లోపు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. దీంతో 2,898 మందిలో ఎంత మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటారు? ఎన్నికల బరిలో చివరకు ఎంత మంది మిగులుతారు? అనేది రేపు సాయంత్రం కల్లా తేలనుంది. ఇక నామినేషన్ల పరిశీలన తర్వాత ఆమోదించినవాటి లెక్కల ప్రకారం.. కేసీఆర్ పోటీ చేయబోతున్న గజ్వేల్ అత్యధికంగా 114 నామినేషన్లకు ఆమోదం లభించింది. వీళ్లలో 28 మంది విత్‌డ్రా చేసుకోగా .. 86 మంది అభ్యర్థులు మిగిలారు. మేడ్చల్‌లో 67, కామారెడ్డిలో 56(కేసీఆర్ పోటీ చేయబోయే రెండో స్థానం), ఎల్బీ నగర్‌లో 57 మంది అభ్యర్థుల నామినేషన్‌లకు ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.

ఈనెల 3వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. 10వ తేదీతో ముగిసింది. మొదటి రోజు 96 మంది, రెండో రోజు 136, 6వ తేదీన 207, 7వ తేదీన 281 మంది, 8వ తేదీన 618 మంది, 9వ తేదీన 1,133 మంది, ఆఖరి

..మిగతా 2 లో

# యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో బతుకులు మారినయా?

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి. మళ్లీ అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.16 వేలు అయితది. కాంగ్రెస్ గెలిస్తే ఉన్నది గూడా మాయమైతది' అని సీఎం కేసీఆర్ అన్నారు. దేశాన్ని 50 ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్‌తో మన బతుకులు మారాయా? అని కేసీఆర్ ప్రశ్నించారు.

**మూడు గంటల కరెంటు చాలంట..**

'పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి 24 గంటల కరెంటు ఇచ్చి వృథా అంటున్నాడు. మూడు గంటల కరెంటు చాలంట. రైతులు 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటే చాలు గంటకు ఎకరం పారుతది అంటున్నడు. మరి రైతుల దగ్గర 10 హెచ్‌పీ మోటార్లు ఉంటయా..? ఉండేది 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటార్లు. రాష్ట్రంల మొత్తం 33 లక్షల మోటార్లు ఉన్నయ్. మరె 33 లక్షల 10 హెచ్‌పీ మోటార్లు ఎవడు కొనాలె..? వీని అయ్య కొంటడా..? 10 హెచ్‌పీ మోటార్లు గుంజుడు వెడితే బోరు పొక్కలల్ల నీళ్లుంటయా..? తియ్యమాటలు చెప్పే కాంగ్రెసోళ్లను నమ్మి మోసపోవద్దు' అని సీఎం సూచించారు.

**కాంగ్రెస్ పై సెటైర్లు..**

'కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ధైర్యంగా పని చేసి అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే పని చేయలేదని కేసీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఏది ఏమైనా కరెంటు సమస్య పరిష్కరించాలని స్థిరమైన నిర్ణయం తీసుకున్నాం. సమస్యను పరిష్కరించి చూపించాం. గిరిజన రిజర్వేషన్లు 10 శాతానికి పెంచుకున్నాం. దళితబంధు లాగానే గిరిజనబంధును కూడా ఇస్తాము. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా దళితులను ఆదుకుందా? కాంగ్రెస్ పాలనలో తాగు, సాగు నీరు, కరెంటు సమస్యలు ఎలా ఉండేవో గుర్తుచేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉండే ఒకే ఒక హక్కు.. ఓటు. ఇది ఎలాపడితే అలా వేసేది కాదు. ఎన్నికలు అనగానే ఎందరో వస్తుంటారు.. ఏవేవో మాట్లాడుతుంటారు. నియోజకవర్గం బాగుపడాలని ప్రతి ఒక్కరూ కోరుకోవాలి. ఆ దిశగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. మంది మాటలు విని ఆగం అయితే ఐదేళ్లపాటు కష్టాలపాలవుతాం. అభివృద్ధిలో రాష్ట్రం ముందుకు వెళ్లాలి... వెనక్కి పోవద్దు. తెలంగాణ ఆత్మగౌరవం మరోసారి నిలబెట్టాలి' అని కోరారు. జానారెడ్డి సీఎం అవుతానని కలలు కంటున్నారని సెటైర్లు వేశారు.

**సంక్షేమ పాలన అందించాం**

'పదేళ్లుగా తెలంగాణలో సంక్షేమ పాలన అందిస్తున్నాం. ఈసారి ఎన్నికలను మనం సీరియస్‌గా తీసుకోవాలి. ఉమ్మడి ఏపీలో రైతులు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ, పదేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించాం. విధివంచితులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. సామాజిక బాధ్యతలో భాగంగానే పింఛన్లు పెంచాం. మళ్లీ అధికారంలోకి రాగానే రూ.5వేల వరకు పింఛన్ పెంచుతాం. జిల్లాకో వైద్య కళాశాల ఏర్పాటు చేశాం. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం తీసుకొస్తే ఆపేందుకు కాంగ్రెస్ వాళ్లు 196 కేసులు వేశారని మండిపడ్డారు.

# బలిదానమైన వారిలో సగం మాదిగలే..

**మొదటిపేజీ తరువాయి**

హామీతో మాదిగల కల నెరవేరబోతుందన్నారు . దళితుడిని కాబట్టి తనను రాష్ట్ర డీజీపీ చేయకుండా మూడు సంవత్సరాలు పక్కన కూర్చోబెట్టారని ఆరోపించారు . దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల విషయంలో దళితులను మోసం చేశారని అన్నారు . దళిత బంధు ఎంత మందికి ఇచ్చారో చెప్పాలని అయన డిమాండ్ చేసారు . మాదిగలతో దేశ ప్రధాని వేదిక పంచుకోవడం గొప్ప విషయమన్నారు . ఇప్పటి వరకు ఏ దేశ ప్రధాని అయిన మాదిగల సమావేశానికి వచ్చారా? అని అయన ప్రశ్నించారు . తెలంగాణ సీఎం కేసీఆర్ అంబేద్కర్ జయంతి, వర్ధంతికి కనీసం దండ కూడ వేయలేదని గుర్తు చేసారు . బీజేపీ, మోదీ ఏది చెప్పిన వందసార్లు ఆలోచించి చెబుతారని స్పష్టం చేశారు .

# కేసీఆర్ ఫ్యామిలీ పవర్ కట్ చేస్తం

**మొదటిపేజీ తరువాయి**

గెలిపించాలని కోరారు.

**డిప్యూటీ సీఎంలుగా చేసి ఉద్యోగం ఊడగొట్టుకున్నారు!**

స్టేషన్ ఘనపూర్ లో నిర్వహించిన కాంగ్రెస్ విజయ భేరి సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక ఆడబిడ్డ ఇక్కడ పోటీ చేస్తుంటే రాజయ్య, శ్రీహరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. రాజయ్య, శ్రీహరి గురించి నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకరి గురించి మరొకరు ఇప్పటికే నిజాలు బయటపెట్టారంటూ సెటైర్లు వేశారు. ఇద్దరూ ఉప ముఖ్యమంత్రిగా పని చేసి ఉద్యోగం ఊడగొట్టుకున్నోళ్లేనని.. సీఎం కేసీఆర్ కే వీళ్లపై నమ్మకం లేదు. ఇంక ప్రజలు ఎలా నమ్ముతారని అడిగారు.

కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బీఆరెస్ ఆరుగురు మహిళలకు టికెట్లు ఇస్తే.. కాంగ్రెస్ 12 మంది మహిళలకు టికెట్లు ఇచ్చిందన్నారు రేవంత్. సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకుంటుంటే.. మంత్రి దయాకర్ రావు వాళ్లను ఖాళీ సీసాలు అమ్ముకోమంటారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుంది.. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుంటే.. ఈ ప్రభుత్వం ఆ కుటుంబం పరువును బజారుకీడ్చిందన్నారు. వంద తప్పులు పూర్తయ్యాక శిశుపాలుడి శిరచ్ఛేదనం జరిగిందని, పాపాల భైరవుడు కేసీఆర్ వంద తప్పులు పూర్తయ్యాయని.. ఈ ఎన్నికల్లో శిరచ్ఛేదనం జరగాల్సిందే.. బీఆరెస్ ప్రభుత్వం నేల కూలాల్సిందే అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్టేషన్ ఘనపూర్ లో ఇందిరమ్మను 25వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# అమిత్ షా టూర్‌లో మార్పులు

- **ఈ నెల 18న రాష్ట్రానికి రాక**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనలో మార్పులు జరిగాయి. వాస్తవానికి ఆయన ఈనెల 17వ తేదీన రావాల్సి ఉంది. కానీ ఆయన షెడ్యూల్ మారడంతో 18వ తేదీన రానున్నారు. ఆయా సెగ్మెంట్లలో నిర్వహించే ప్రచార సభలతో పాటు రోడ్డు షో అమిత్ షా పాల్గొననున్నారు. 18న ఉదయం 10 గంటలకు గద్వాలలో నిర్వహించే సభకు హాజరవుతారు. మధ్యాహ్నం 12 గంటలకు నల్లగొండ సభల్లో, అనంతరం 2 గంటలకు వరంగల్ తూర్పు ప్రచార సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు జీహెచ్ఎంసీ పరిధిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిర్వహించే రోడ్డు షోలో అమిత్ షా పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు ఢిల్లీకి తిరుగు పయనం కానున్నారు. గద్వాల నియోజకవర్గంలో బీజేపీ నేతలపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దాడులపై బీజేపీ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, లీగల్ సెల్ నాయకుడు ఆంటోనీ రెడ్డి, రామారావు తదితరులు మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ఎన్నికల అధికారి చర్యలు తీసుకోకుంటే ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి, సుప్రీంకోర్టుకు సైతం వెళ్తామని బీజేపీ నాయకులు వెల్లడించారు. అలాగే నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై అధికార పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసు యంత్రాంగం పూర్తిగా అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపణలు చేశారు.

# కేటీఆర్‌తో అట్లుంటది మరి!

**– నీలోఫర్ కేఫ్‌లో ఐటీ మంత్రి సందడి..**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా ఉంటున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బంజారాహిల్స్ నీలోఫర్ కేఫ్‌లో సందడి చేశారు. ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చే సందర్భంగా నీలోఫర్ కేఫ్‌కు వచ్చిన మంత్రి కేటీఆర్ అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. నీలోఫర్ కేఫ్‌లో చాయ్ తాగుతున్న పలు కుటుంబాలతో మంత్రి కేటీఆర్ ముచ్చటించారు.

అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా ఉంటున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే. తారక రామారావు బంజారాహిల్స్ నీలోఫర్ కేఫ్‌లో సందడి చేశారు. ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చే సందర్భంగా నీలోఫర్ కేఫ్‌కు వచ్చిన మంత్రి కేటీఆర్ అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. నీలోఫర్ కేఫ్‌లో చాయ్ తాగుతున్న పలు కుటుంబాలతో మంత్రి కేటీఆర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి కేటీఆర్ పైన ముఖ్యంగా హైదరాబాద్ అభివృద్ధిపై ప్రశంసలు కురిపించారు. హైదరాబాదులో ఉన్న శాంతి భద్రతలు, అభివృద్ధి అద్భుతంగా ఉన్నాయన్నారు.

బెంగళూరులో పని చేస్తున్న యువకుని కుటుంబంతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. బెంగళూరు నుంచి తన కుటుంబంతో గడిపేందుకు వచ్చిన ప్రతిసారి హైదరాబాద్ నగరం వినూత్నంగా కనిపిస్తుందని ముఖ్యంగా గత పది సంవత్సరాలలో హైదరాబాద్ అద్భుతంగా మార్పు చెందిందని ఆయన తెలిపారు. దశాబ్దాల క్రితం వారణాసి నుంచి వచ్చి హైదరాబాదులో స్థిరపడ్డామని.. అయితే, గత పది సంవత్సరాల్లో హైదరాబాద్ మారిన తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం కులాలు మతాలు.. ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి జీవించే వాతావరణన్ని కలిగి ఉందన్నారు.

ఆ తర్వాత పలువురు మహిళలతో మంత్రి కేటీఆర్ సంభాషించారు. తన కొడుకుకి కేటీఆర్ అంటే ప్రత్యేక అభిమానమని ఒక మహిళ తెలిపారు. మహిళలతో సంభాషిస్తున్న సందర్భంగా మంత్రి కేటీఆర్ వారి కుటుంబ నేపథ్యం, ప్రభుత్వ పనితీరు పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

# కేసీఆర్, కేటీఆర్ అహంకారాన్ని దించేస్తం

- **మునుగోడు పార్టీలు రాజగోపాల్‌రెడ్డి పేరెత్తితేనే వణుకుతున్నయ్**
- **కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**



**మునుగోడు, విశాల భారతి:** సీఎం కేసీఆర్, కేటీఆర్ అహంకారాన్ని ఈ ఎన్నికల్లో దించేస్తామని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మండలం కు ప్రజా దీవెన సభను ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో జనాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఏళ్లు కొట్లాడి, ఎంతో మంది ఆత్మ బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆత్మగౌరవం లేదని మండి పడ్డాడు. తెలంగాణ లో ఇప్పుడు జరిగే ఎన్నికలు ఆత్మ గౌరవ ఉద్యమం కోసం, కేసీఆర్‌పై ఉద్యమం చేయడానికి బీజేపీ వాళ్ల మాటల నమ్మి నా పదవి త్యాగం చేసి పోరాటం చేశాను. ఉప ఎన్నిక తర్వాత మద్యం కుంభకోణం కేసులో కవితని అరెస్ట్ చేయకపోవడం తో బిజెపి, టిఆర్ఎస్ ఒక్కటేనని అని అర్థమైంది . నల్గొండ జిల్లాలోని బీఆర్ఎస్ లీడర్లకు నేను కాంగ్రెస్ లోకి వచ్చాను అంటేనే గజ గజ వణుకుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఒక్క బిఆర్ఎస్ అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటును తాకనీయం అని అన్నాడు. పది సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్న కేసీఆర్ కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. తెలంగాణకు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ మోసం చేశాడు.డబల్ బెడ్ రూమ్ ఇస్తానని ఇంటికొక ఉద్యోగం ఇస్తానని మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేశాడు. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం అని తెలిసిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి. ఎమ్మెల్యే గా నియోజకవర్గ అభివృద్ధి కోసం అసెంబ్లీలో ఎన్నిసార్లు మాట్లాడిన స్పందించని కేసీఆర్ నా రాజునామాతో మునుగోడు ప్రజల కాల దగ్గరికి వచ్చి అభివృద్ధి చేశాడు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసింది .ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తుంది, ఇంటి స్థలం ఉన్న పేదలకు ఐదు లక్షల రూపాయలు,ఆసర పింఛన్ 2000 నుండి 4వేలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం లాంటి మరెన్నో పథకాలు పెట్టింది.లక్షల కోట్లు దోచుకుంటున్న కేసీఆర్ గురించి చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం ఒక తాటి మీదికి రావాల్సిన అవసరం ఉందని అన్నాడు. ఒకసారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సిద్దిపేట, సిరిసిల్లకు దీటుగా అభివృద్ధి చేసి చూపిస్తా.



# రైతు బిడ్డకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- **మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి**
- **బీసీలకు న్యాయం చేసే బీజేపీని గెలిపించాలని పిలుపు**

**మునుగోడు, విశాల భారతి:** 'మునుగోడు గడ్డపై పుట్టిన బిడ్డగా మీ ముందుకు వచ్చాను' ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించి చూడండి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తా.. అభివృద్ధి చేయకుంటే మళ్లీ ఓటు అడగడానికి మీ ముందుకు రానని బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం గట్టుప్పల్ మండలం తేరటుపల్లి, శేరిగుడెం, నాంపురం, గట్టుప్పల, వెల్మకన్నెతో పాటు మునుగోడు మండలంలోని చలిమెడ, కొంపెల్లి గ్రామాల్లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తో కలిసి కృష్ణారెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా 'చలమల్ల' మాట్లాడుతూ .. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు మోసపూరిత మాటలతో సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నారని, వారి ప్రలోభాలకు లొంగకుండా,మీ ఇంటి బిడ్డను ఆదరించి గెలిపించాలని కోరారు. ఇప్పటివరకు బీసీల పట్ల ఓట్ల కోసం కపటం ప్రేమలు చూపిన పార్టీ కాకుండా, బీసీ అభ్యర్థినీ సీఎం చేసే బీజేపీని నమ్మి గెలిపించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్ రెడ్డి వివరించారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, కట్ట లింగస్వామి, వర్కాల నరసింహ, బ్రహ్మయ్య పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆరు నూరైనా కాంగ్రెస్‌పార్టీదే అధికారం



- **మాజీ ఎమ్మెల్యే, నకిరేకల్ అభ్యర్థి వేముల వీరేశం**
- **రామన్నపేట మండలంలో ఎన్నికల ప్రచారం**

**రామన్నపేట, విశాల భారతి:** రాబోయే ఎన్నికల్లో ఆరు నూరైనా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి అధికారంలోకి వస్తుందని నకిరేకల్‌మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. మంగళవారం రామన్నపేట మండలం సర్నేనిగుడెం, వెల్లంకి, నిధాన్ పల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ అబద్ధపు హామీలను గుప్పిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్‌ప్రభుత్వం గత పదేండ్ల కాలంలో దాచుకోవడం దోచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది, నీళ్లు , నిధులు నియామకాల్లో అన్యాయం జరుగుతుందని పోరాడి తెలంగాణ సాధించుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలని మోసం చేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రతి పేదవాడికి ఆదుకుంటామని అన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ లోన్లు వచ్చేవి కానీ అన్నిటినీ బీఆర్ఎస్ సర్కారు పాతరేసింది. ఇండ్లు లేని పేదలకి ఇండ్లు అందజేస్తుందనీ అన్నారు. ఏకకాలంలో 2లక్షల రూ.లని మాఫీ చేస్తుందని,కౌలు రైతులకు కూడా రైతు బంధుని అమలు చేస్తుందన్నారు.పిలాయి పల్లి, ధర్మారెడ్డి కాల్వ పనులు నేనే ప్రారంభించిన పూర్తిచేసే బాధ్యత కూడా నాదే అన్నారు. అందరూ హస్తం గుర్తుకి ఓటువేసి గెలిపించాలని అన్నారు. గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పిలాయి పల్లి ధర్మారెడ్డి కాల్వకు వేముల వీరేశం తీసుకొచ్చిన నిధులతో చేసింది తప్ప ఇప్పుడున్న ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందుతాయని తెలిపారు. అనంతరం నిదాన్ పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి ఉదయ్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తాటి పాముల శేకర్ గౌడ్, నాయకులు పున్నా రమేష్, పూన్న జగన్మోహన్, రాపోలు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# బీఎడ్ ప్రత్యేక రౌండ్ లో భాగంగా 2604 సీట్లు కేటాయింపు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** బీఎడ్ కోర్సులో కేటాయించిన సీట్ల వివరాలను టీఎస్ సెట్ కన్వీనర్ ప్రొ. పి రమేష్‌బాబు మంగళవారం వెల్లడించారు . ప్రత్యేక రౌండ్ లోభాగంగా కన్వీనర్ కోటా కింద 6,419 సీట్లకు గాను 3,988 అభ్యర్థులు వెబ్ ఆప్షన్ ద్వారా అప్లై చేసుకున్నారు. ఇందులో లో 2604 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు . సీట్లు పొందిన అభ్యర్థులు నిర్దేశించిన ఫీజును చెల్లించి బుదవారం నుండి ఈ నెల 17 వరకు ఆయా కళాశాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు .

# పూర్తయిన నామినేషన్ల పరిశీలన

**మొదటిపేజీ తరువాయి**

రోజు అధికంగా 2,327 మంది వేశారు. అలా.. ఎన్నికల్లో మొత్తం 4,798 మంది నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.2018 ఎన్నికల్లో 119 నియోజకవర్గాలకు 2,399 నామినేషన్లు వేయగా అందులో 456 తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన వాళ్లలో 367 మంది అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. చివరకు 1,821 మంది ఎన్నికలో బరిలో నిలిచారు. అయితే.. ఎన్నికల్లో 1,569 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం గమనార్హం.



# ఆశీర్వదించండి.. అభివృద్ధి పనులు పూర్తి చేస్తా

**మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

**మునుగోడు, విశాల భారతి:** ఈ సారి మళ్లీ ఆశీర్వదించి గెలిపిస్తే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని మునుగోడు బీఆర్ఎస్‌అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం చండూరు మండలం నెర్మట, జోగుగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని స్వయంగా బోనం ఎత్తుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ గ్రామానికి సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తానని హామీలు ఇచ్చుకుంటూ , పరిష్కారం దిశగా 90 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. రోడ్లు కమ్యూనిటీ హాలు అవసరం ఉన్నచోట రిపేర్లు, సంక్షేమ కార్యక్రమాల విషయంలో రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి కార్యక్రమాలతో పాటు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులను కూడా పంపిణీ చేశామన్నారు. ప్రతి ఒక్కరికి జవాబుదారి తరంగా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ఉప ఎన్నికల్లో మీరు దీవిస్తే కేవలం ఒక సంవత్సరం వ్యవధిలోనే రూ. 570 కోట్లతో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందిస్తానని గ్రామానికి సంబంధించిన అన్ని రకాల అభివృద్ధి పనులను దగ్గరుండి చూసుకుంటానని మరొకసారి కెసిఆర్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని దీవించి, ఆదరించి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌ది పూటకో అవినీతి

**మొదటిపేజీ తరువాయి**

సెటైర్లు వేశారు. 10 ఏండ్లలో చేయని అభివృద్ధి 10 రోజుల్లో ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ ఫక్తు రాజకీయాలతో తెలంగాణ ఆగమవుతోందని ఆయన విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ 70 ఏండ్లు అధికారంలో ఉండి గరీబ్ హఠావో.. ఇందిరమ్మ ఇండ్లు అని నినాదాలకు మాత్రమే పరిమితమైందన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై కోడి కాంగ్రెస్, బీఆర్ఎస్ పరిస్థితి గుడ్డు మీద ఈకలు పీకినట్లు ఉందని ఆయన చురకలంటించారు. ఈరెండు పార్టీల డీఎన్ఏ అవినీతి మాత్రమేనని విరుచుకుపడ్డారు. పూటకో అవినీతికి ఈ పార్టీలు పాల్పడుతున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ కొత్త పథకాలను ప్రవేశపెట్టిందని, అయితే గతంలోని నిరుద్యోగ భృతి ఎందుకు అమలుచేయలేదని ఆయన నిలదీశారు. సీఎం కేసీఆర్ కుంభకర్ణుడిలా పదేళ్లు నిద్రపోయి.. పగటి వేష గాళ్లలాగా ఓట్లు అడుక్కునేందుకు వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కాపలా కుక్కలా ఉంటానన్న కేసీఆర్.. గుంటనక్కలా మారారని ఫైరయ్యారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి వంత పాడే పార్టీ మజ్లీస్ అని, వీరంతా తోడు దొంగలు.. గజ దొంగలని ఆయన విమర్శలు చేశారు. తమది పీపుల్స్ మేనిఫెస్టో అని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ మేనిఫెస్టో ఉండబోతోందని వెల్లడించారు. ఇతర పార్టీల్లాగా అమలుకు సాధ్యంకాని హామీలు తాము పొందుపరచలేమని క్లారిటీ ఇచ్చారు. బీజేపీ నుంచి ఇతర పార్టీలకు వెళ్ళొద్దని కోరుకుంటున్నానని విజయశాంతిని ఉద్దేశించి ఆయన చెప్పారు. కానీ వారి వ్యక్తిగత అవసరాల కోసం తాము మాత్రం చేసేదేముందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మోసం చేయడం వల్లే విజయశాంతి బీజేపీలోకి వచ్చారని, మళ్ళీ అక్కడికే వెళ్తారని తాను అనుకోవడం లేదన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
3
బుధవారం,
15.11. 2023
హైదరాబాద్



# సంక్షేమ కార్యక్రమాలు బొల్లం మల్లయ్య యాదవ్ ను గెలిపించాలి

- కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకర అజయ్ కుమార్

**మునగాల విశాల భారతి:** మండల కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెల్లి కారు గుర్తుకే ఓటు వేయించాలని ఆయన కోరారు. కోదాడ నియోజకవర్గం మల్లయ్య యాదవ్ ఎమ్మెల్యే అయిన తర్వాత పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి మూడు వేల దరఖాస్తులను పరిష్కరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాబోయే రోజులు సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే ఈనెల 30 తారీఖున జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు నాయకులకు సాంభూతిపరులకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో కోదాడ చిలుకూరు నడిగూడెం మండలాల ప్రజలు మల్లయ్య యాదవ్ కు బ్రహ్మరథం పడుతున్నారని ఈనెల 19 నుండి 21 వరకు మునగాల మండలంలో జరగనున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగర్ రమేష్, కార్యదర్శి యలక వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తొగర్ సీతారాములు, ఉపాధ్యక్షుడు గోపిరెడ్డి నాగిరెడ్డి, వేమూరి సత్యనారాయణ, నాగు శంకర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణను గెలిపించండి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరావు

**మహబూబాబాద్ విశాల భారతి:** ఇల్లందు నియోజక వర్గ సిపిఐ (ఎంఎల్ )న్యూడెమొక్రసీ అభ్యర్థిగా కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక సీపీఐ (ఎంఎల్ ) న్యూడెమొక్రసీ కార్యాలయంలో జడ సత్యనారాయణ జి .సక్రు అధ్యక్షతన జరిగిన సదస్సు నిర్వహించారు. అనంతరం గార్ల మండల కేంద్రంలో విస్తృతంగా రిక్షాపై న్యూడెమొక్రసీ అభ్యర్థి మోకాల కృష్ణను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాసాదినేనివెంకటేశ్వ రావు, ఆవునూరు మధు లు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 30న ఎన్నికలు జరుగుతున్నాయి ఈ ఎన్నికలలో మూడోసారి అధికారం కోసం భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పోరాడుతున్నది. దేశంలో ఉమ్మడి రాష్ట్రంలో అతి ఎక్కువ కాలం అధికారం సాగించిన కాంగ్రెస్ పార్టీ ఒకసారి అవకాశం ఇవ్వండి అంటూ తీవ్రస్థాయిలో బిఆర్ఎస్తో పోటీపడుతుంది. కేంద్రంలో అధికారం చాలా ఇస్తున్న భారతీయ జనతా పార్టీ కూడా మాకు ఈసారి అధికారాన్ని ఇస్తే బీసీని ముఖ్య మంత్రి చేస్తామని కొత్త నినాదంతో ముందుకొస్తున్నది. ఎన్నికలలో ఇతర పార్టీలు కూడా పోటీకి దిగుతున్నాయి, అని అన్నారు. తెగించి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత తొమ్మిదిన్నర ఏళ్ల కాలపు టిఆర్ఎస్ లేదా నేటి బిఆర్ఎస్ పాలన ఆగం చేసింది రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్లతో అప్పులపాలు చేసింది అన్ని రంగాలను అవినీతికి అశ్విత పక్షపాతానికి గురి చేసింది. అవినీతి లంచగొండితనం బంధుప్రీతి రాష్ట్ర మంత్రుల వికిట ఆకాశం చేస్తున్నాయి. పౌర ప్రజాస్వామ్యకు హక్కులు మృగమయ్యాయి రాజ్యాంగ బద్ధంగా సాగాల్సిన పాలనకు పాదరేసిన కేసిఆర్ నిజం కాలువనాటి విధంగా ఆధునిక రూపంలో గడీల పాలన దొరల పాలనే సాగించాడు గత రెండు దాకాలుగా అధికారం కొనసాగించినప్పటికీ ప్రజలకు ఇచ్చిన ప్రధానమైన వాగ్దానాల అమ్మల లో ఘోరంగా వైఫల్యం చెందాడు దళితులకు ఇస్తానన్న మూడు ఎకరాల భూమి నినాదాన్ని టిఆర్ఎస్ నిలువునా పాత్ర పెట్టింది ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం అన్న నినాదం ఏనాడు గాల్లో గడిచిపోయింది కేజీ టు పీజీ ఉచిత విద్య మాయలేడిగా మారింది విద్యారంగం పూర్తిగా విద్యాజమైంది వైద్య ఆరోగ్య రంగాలు కార్పొరేట్ మెడికల్ గా మారి మూడు పూవులు ఆరుకాయలుగా వర్ధిల్లు ఉన్నాయి రైతుబంధు ఇస్తానని రైతులకు ఇచ్చే విత్తనాలను ఎరువులను పురుగుమందులను ఇతర పథకాలనుపూర్తిగా రద్దు చేసిన కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని కోల్పో లేకుండా దెబ్బతీశాడు సంక్షోభ వ్యవసాయంగానే గాలికి వదిలేసి ఎగుమతి ఆధారిత వ్యాపార వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అసంఖ్యాక చిన్న సన్న గారు మధ్యతరగతి రైతంగానే ఆత్మహత్యల పాలు చేస్తున్నాడు. కార్యక్రమంలో వై ఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్, పిఒడబ్ల్యు జిల్లా నాయకురాలు జడ ఐలమ్మ, పార్టీ మండల నాయకులు మట్టపల్లి వీరభద్రం, పాక వెంకన్న, గౌని భద్రయ్య, మంగీలాల్, మానియా, సక్రూ భద్రాజి, ఎస్ మనోహర్, వీరన్న, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.



# యువత మీదనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంది

**రెవరెంట్ ఫాదర్ అరిక జోనేష్**

**గరిడేపల్లి విశాల భారతి:** యువత మీదనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని రెవరెంట్ ఫాదర్ జోనేశ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ అనూష అధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ కి పిల్లలంటే చాలా ఇష్టమని అందుకే ఆయన పుట్టిన రోజు న ప్రతి సంవత్సరం అన్ని పాఠశాలల్లో బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని , ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. బాలలు పువ్వుల లాంటి వారని, వారని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని తల్లిదండ్రులను కోరారు. ప్రతి విద్యార్థి బాల్యం నుంచే క్రమశిక్షణ తో మెలిగి విద్యాబుద్ధులు నేర్చుకొని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెంట్ ఫాదర్ జోస్, ప్రిన్సిపల్ సిస్టర్ అనూష, సిస్టర్స్ జైమోల్, సుజిత, అరుణ,జ్యోతి, వీరస్వామి,జరీనా,ఝాన్సి,గురుస్వామి, ఉపేంద్ర చారీ, స్వాతి, మమత, ఎం. నాగరాజు, కిరణ్, జి.నాగరాజు, శివ, లక్ష్మి,బ్రదర్స్ బికాస్ , సూరజ్,కాస్మోస్, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నడిగూడెం విశాలభారతి:** మండల కేంద్రంలోని ఎస్వీ ఆర్ టెక్నో స్కూల్లో మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణతో ఎంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాసాని ఉపేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు స్లిప్పు పంపిణీ కట్టుదిట్టమైన చర్యలు

- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు చర్యలు
- సి విజల్ యాప్ వినియోగం పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలి
- జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్



**సూర్యాపేటవిశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు అందరికీ తప్పనిసరిగా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ , ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పుల అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారి నియమించాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలని, వివిధ రాజకీయ పార్టీల బి.ఎల్.ఏ లను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీ లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పై ప్రతి రోజూ నివేదికలు సమర్పించాలని, ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు జాబితా పై వచ్చిన ఫిర్యాదులు, వాటి పై తీసుకున్న చర్యల వివరాల రిజిస్టర్ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచరులకు సి విజల్ యాప్ పై అవగాహన కల్పించాలని, సి విజల్ యాప్ ను విస్తృతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ను అరికట్టేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, సంభందిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మిత్రపక్షాలు ఐకమత్యంతో పనిచేసి విజయం సాధించాలి

**రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి విజయం కోసం కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి వచ్చిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ఇరు పార్టీల కార్యకర్తల సమావేశంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీలు రెండు కూడ పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ఉచితంగా విద్యుత్, మహిళలకు ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం, పేదల ఇళ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ సిపిఐ పార్టీ ల మధ్య కుదిరిన ఎన్నికల పొత్తులో భాగంగా సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి విజయానికి సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రిషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్త సైనికుని వలె పనిచేసి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి వంద ఓట్లు వేయించి రాంరెడ్డి దామోదర్ రెడ్డి విజయానికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,సీనియర్ నాయకులు వేణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఖమ్మంపాటి రాము, దంతాల రాంబాబు, చామల అశోక్, నిమ్మల ప్రభాకర్, పెండ్ర వెంకన్న, వాడపల్లి వెంకన్న, గోపగాని రవి, ఎడెల్లి శ్రీకాంత్, ఖమ్మంపాటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**పిల్లలే ఉపాధ్యాయులుగా మారిన వేళ**

**మహబూబాబాద్ విశాల భారతి:** ముత్యాలమ్మ గూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాత్రో ఉపాధ్యాయులుగా పాల్గొని ఉత్తమ ప్రదర్శన చేసిన బోధకులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాయురాలు భాగ్యమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పినపాక ఎవరి గడ్డ కాదు

- ధన అహంకార పార్టీలను ఓడించడమే సిపిఎం పార్టీ లక్ష్యం
- కొమ్ములు విరిచి పోరాటం చేసే వీరులే కమ్యూనిస్టులు
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**పినపాక విశాల భారతి :** పినపాక ఎవరి అడ్డా ఎవరి గడ్డ కాదని అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అడ్డా ఎక్కడ ఉందో ముందుగా తెలుసుకొని మాట్లాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న అధ్యక్షతన శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మతతత్వ బిజెపి పార్టీని ఓడించడమే కమ్యూనిస్టుల ముఖ్య లక్ష్యమన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వాలు తమ అడ్డా అని చెప్పుకోవడం కాదని కమ్యూనిస్టులు ఇలాకాలో బూర్జువా పార్టీలకు స్థానం లేదన్నారు. మునుగోడు లో అప్పటి పరిస్థితులను బట్టి బిజెపిని ఓడించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ తో పొత్తుపెట్టుకుందన్నారు. ఆరోజు ఆ నిర్ణయం తీసుకోకపోతే ప్రస్తుతం మతతత్వ పార్టీ బిజెపి గెలిచి ఉండేదని దీంతో ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరిన నాయకులంతా దాంట్లోకి వెళ్లేవారు కాదా అంటూ ప్రశ్నించారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం పైన దృష్టి సారించి పార్టీని బలోపేతం చేశామని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ సీపీఎం అమ్ముడుపోయే పార్టీ కాదని, ఎవరైనా ఆమాట అంటే వారి తాటతీస్తామన్నారు. ధన అహంకారుల మెడలు వంచి, కొమ్ములు విరిచి పోరాటం చేసే వీరులు కమ్యూనిస్టులన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు ప్రతిపక్షాల గొంతును నొక్కుతున్నాయని, రాజ్యాంగ వ్యవస్థలను తమ స్వార్థానికి ఉపయోగించుకుంటున్నాయని, ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నాయని, ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చి వేస్తుందని మండిపడ్డారు. మతతత్వ పార్టీలకు ఇక్కడ చోటు లేదన్నారు. బిజెపిని ఓడించటమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడిగు రమేష్, దుబ్బ గోవర్ధన్, శాఖ కార్యదర్శిలు, సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎస్సీ సెల్ ఉప అధ్యక్షుడిగా బొల్లేద్దు నాగయ్య



**నూతనకల్ విశాల భారతి:** మండలం పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బొల్లేద్దు నాగయ్యని మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశానుసారం ఎస్ సి సెల్ తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గా ప్రకటించినట్లు నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బొల్లేద్దు నాగయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్కి నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేందుకు నిర్విరామంగా కృషి చేస్తానని తెలిపారు. మలిదశ ఉద్యమ నాయకుడు మందుల సామెల్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగల గిరిధర్ రెడ్డి పన్నాల మల్లారెడ్డి ఉప్పల పాపయ్య బత్తుల నాగమల్లు ఏర్పకుండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ తోనే ప్రజల జీవితాల్లో వెలుగులు

- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్తి బొల్లం మల్లయ్య యాదవ్

**నడిగూడెం విశాలభారతి:** మీ బిడ్డనై వస్తున్న ఆశీర్వదించండి అండగా ఉంటానని కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కేశవపురం వేణుగోపాలపురం బృందావనపురం నడిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా చూస్తూ పరిపాలన సాగిస్తున్నారని, బీఆర్ఎస్ అధికారంలో వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు 24గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తారో, 3 గంటల కరెంటు ఇస్తామంటున్నా కాంగ్రెస్కు ఓటేస్తారో ప్రజలు ఆలోచించి, నిర్ణయం తీసుకోవాలన్నారు. మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి సురక్షితమై తాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని గుర్తు చేశారు. గతంలో రైతులు కరెంటు, ఎరువులు, విత్తనాల కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారని గుర్తుచేశారు. మా పథకాన్ని అమలుచేయనున్నట్లు తెలిపారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్లు గోసుల రాజేష్ , పుట్టా రమేష్ , బిఆర్ఎస్ నాయకులు పాలడుగు ప్రసాద్, దేవబత్తిని సురేష్ ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, మారుతి ఉపేందర్,బడేటి చంద్రయ్య, చలపతి,పాటకోట్ల నాగేశ్వరరావు, పోటు ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, ఉపేందర్ బొల్లం శీను దున్న సుధాకర్ దాసరి శీను ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం

- పగిడేరు అభివృద్ధి ప్రదాత కామ్రేడ్ పులి సోమ నరసయ్య
- సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు

**మణుగూరు విశాల భారతి :** ఉమ్మడి రామంజవరం గ్రామపంచాయతీ, మరియు పగిడేరు పంచాయతీ పరిధిలో అనేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కామ్రేడ్ పులి సోమ నరసయ్య పాత్ర మరువలేనిదని, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రధాన పాత్ర పోషించారని సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు అన్నారు. మంగళవారం పగిడేరు పంచాయతీ గొల్ల కొత్తూరులో కామ్రేడ్ పులి సోమనరసయ్య ఆరో వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు అనేక నిర్బంధాలు విధించినప్పటికీ రామనుజవారం నుండి గొల్ల కొత్తూరు రహదారిని సాధించడంలో అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. జైలు జీవితాన్ని కూడా గడిపారన్నారు. నక్సలైట్లు నిర్బంధాలు కూడా బెదరకుండా ప్రత్యేక పాత్ర వహించారన్నారు. పోరాటాల పురటిగడ్డ పగిడేరు లో కామ్రేడ్ పులి స్వామి నరసయ్య ఆదర్శప్రాయుడన్నారు, ఈ గడ్డమీద పుట్టిన ప్రతి బిడ్డ చైతన్యవంతంగా ఆలోచిస్తూ చదువుల్లో ఉన్నత స్థానంలో రాణిస్తున్నారని అన్నారు, భవిష్యత్తులో మణుగూరు మండలంలో సిపిఎం, బీఎస్పీ కలిసి పులి సోమ నరసయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు, అనంతరం ప్రజా గాయకుడు సూర్యనారాయణ పులి సోమ నరసయ్య జీవిత చరిత్రను గుర్తు చేసుకుంటూ పాటలు ఆలపించారు, ఆ పాటలు ఆ ప్రాంత ప్రజలను ఎంతో ఆలోచింపజేసాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు లెనిన్ బాబు, ఉత్పతల నరసింహారావు, మండల కమిటీ సభ్యులు మడి నరసింహారావు, తోట పద్మ, తాటి నరసింహారావు, కుంజా నరసింహారావు, తాళ్లపల్లి ఉప్పలయ్య, పులి కొమరయ్య, సోమక్క, వెంకన్న, యాకయ్య, ఏక స్వామి నర్మదా, పులి లక్ష్మీనారాయణ, విజయశాంతి, గోపమ్మ, శ్రీను, మల్లిక, కుంజ రాజు, మధు రామకోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ని గెలిపించండి - మంత్రి కేటీఆర్

- తెలంగాణ అభివృద్ధి దేశానికి ఆదర్శం
- నకిరేకల్ లో బిఆర్ఎస్ ని గెలిపించండి
- వెలిమినేడులో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలి - ఎమ్మెల్యే
- అభివృద్ధి పనులు జరగాలంటే బిఆర్ఎస్ కు ఓటేయండి
- చిట్యాల రోడ్ షో లో పాల్గొన్న మంత్రి కేటీఆర్



**చిట్యాల విశాలభారతి:** అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పురపాలక ఐటి శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం, నకిరేకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిస్థితులు ఎట్లా ఉండెనో కేసీఆర్ నాయకత్వంలో ఇప్పుడు పరిస్థితులు ఎట్లా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఐదు లక్షల జీవిత బీమా అందిస్తామని, 18సం.లు నిండిన ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మి పథకం పేరుతో నెలకు 3000 అందిస్తామని, బిజెపి ప్రభుత్వం రూ.400 లు ఉన్న గ్యాస్ ని రూ.1200 లకు పెంచిందని కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ400 కే గ్యాస్ అందజేస్తామన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 93 వేల మందికి రైతు బంధు పథకం కింద 1000 కోట్ల రూపాయలను అందించామన్నారు. అలాగే 43 వేల మందికి ఆసరా పెన్షన్లు, 10వేల 400 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద లబ్ది పొందారని, సీఎంఆర్ పథకం కింద 6700 మందికి 24 కోట్ల రూపాయల ను అందించామని,రామన్నపేటలో 50 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరణ, నకిరేకల్ లో 32 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని, ఐదు కోట్ల రూపాయలతో డిగ్రీ కళాశాలను కూడా మంజూరు చేశామన్నారు. ఇవన్నీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగినవేనన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని అంటున్నారు. ప్రతి ఒక్క పథకం కళ్ళముందే కనబడుతుంటే అధికారంలోకి రావాలని అపోహాలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎదుర్కోవడానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు ప్రయత్నం చేస్తున్నారని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా బిఆర్ఎస్ పార్టీదే అధికారమని అన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కొన్ని అభివృద్ధి పనులను కోరారని చిట్యాల మండలంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని అలాగే యువతకి ఉపాధి కోసం వెలిమినేడులో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి అవకాశాలు కల్పించాలని కోరారని, ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేయడం, చిట్యాల జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అడిగారని ఇవన్నీ పూర్తి కావాలంటే మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ కూడా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# ఊరు వాడకి అండ ఎర్రజెండా

## కారం పుల్లయ్యనీ గెలిపించండి

**భద్రాచలం విశాల భారతి:** ఊరు వాడకి ఎర్రజెండానే అండగా నిలుస్తుందని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భద్రాచల పరిరక్షణ కోసం సిపిఐఎం అభ్యర్థి కారం పుల్లయ్యను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణంలో కారం పుల్లయ్య గెలుపు కోరుతూ నివాస ప్రాంతాల జోన్ కమిటీల ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న ఏజే రమేష్ మాట్లాడుతూ సీపీఐఎం ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నంతకాలం భద్రాచలం నియోజవర్గం సమగ్ర బుద్ధి గాంచిందని గుర్తు చేశారు. 2009వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సత్యవతి 2018లో గెలిచిన వీరయ్యలు భద్రాచలం అభివృద్ధికి అడ్డుగా నిలిచారని విమర్శించారు. భద్రాచలం అభివృద్ధికి నిధులు కేటాయించడంలో బారసా సర్కార్ వివక్షతను చూపిస్తుందని అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ విఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి భద్రాచల సమగ్ర అభివృద్ధికి సిపిఐఎం పార్టీ ప్రజాప్రతినిధిని గెలిపించాలని కోరారు. అసెంబ్లీలో సిపిఐఎం లేని లోటు ఈ ఐదేళ్ల కాలంలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు దీని అర్థం చేసుకొని రానున్న అసెంబ్లీ కి ఎర్రజెండాను పంపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యురాలు మర్లపాటి రేణుక సున్నం గంగ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు ఎర్రశెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు తోపాటు శాఖ కార్యదర్శిలు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నెహ్రూ జయంతి

- పిల్లలే మన జాతి భవిష్యత్తు మూలస్తంభాలు
- దేశానికి మొట్టమొదటి ప్రధానిగా నెహ్రూ సేవలు అద్వితీయం

**భద్రాచలంవిశాల భారతి:** జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు ఆనంద్, జోసెఫ్ లీగల్ అడ్వైజర్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది మల్లెల సత్యనారాయణ

జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఫోరం భద్రాద్రి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు ఆనంద్, జోసెఫ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, పిల్లలే మన జాతి భవిష్యత్తు మూలస్తంభాలని, దేశానికి మొట్టమొదటి ప్రధానిగా నెహ్రూ సేవలు అద్వితీయమని, ఆయన కృషిని భవిష్యత్తు తరాలకు అందించాలని వారుఅన్నారు . బాలల హక్కులు, విద్య, పిల్లల సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి భారతదేశం అంతటా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 న భారతదేశం యొక్క మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజును ఘనంగా జరుపుకుంటారని వారు అన్నారు . అంతే కాకుండ పిల్లలను ఇష్టపడేవాడని, ఈ రోజున, భారతదేశం అంతటా పిల్లల కోసం అనేక విద్య, ప్రేరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. భారత దేశంలో, 1948 నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, దీనిని ఫ్లవర్ డే అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. మన దేశంలో బాలల హక్కులు, స్వేచ్ఛ, విద్యను పరిరక్షించడానికి, బాలల దినోత్సవాన్ని జరుపుకునే ప్రక్రియ ప్రారంభించారన్నారు. సమాజ అభివృద్ధిలో పిల్లల ప్రాముఖ్యత గురించి మరింత అవగాహన కల్పించాలని కోరారు. సమాజంలో ప్రబలంగా ఉన్న పిల్లల నేరాలు, అన్యాయాల గురించి అవగాహన కల్పించడానికి పాఠశాలలు, సంఘాలు, ఇతర క్లబ్‌ల ద్వారా భారీ వేడుకలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పిల్లలే మన జాతికి చరిత్ర నిర్మాతలని వారి విద్యా బోధన సరైన రీతిలో ఉండాలని వారన్నారు అలాగే విద్యార్థుల జీవితాలపై ప్రభావం చూపడానికి పాఠశాలలు అత్యంత బాధ్యత వహిస్తాయని, అందువల్ల బాలల దినోత్సవాన్ని అత్యంత ప్రాముఖ్యత, పరిపూర్ణతతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకటేశ్వరరావు, అనిల్ రామాచారి సాయిబాబా, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ బీమాతో ఇంటింటికీ ధీమా

- 24 గంటలు కరెంటు కావాలా.. 3గంటలు కావాలా?
- 11సార్లు గెలిపించిన కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట కు చేసింది ఏమీ లేదు
- పేట ప్రజలకు మూసి మురికి నీటి నుండి విముక్తి కల్పించింధి జగదీష్ రెడ్డే

**సూర్యాపేట విశాలభారతి:** తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా చూస్తూ పరిపాలన సాగిస్తున్నారని, బీఆర్ఎస్ అధికారంలో వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు 24గంటల కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తారో, 3 గంటల కరెంటు ఇస్తామంటున్నా కాంగ్రెస్‌కు ఓటేస్తారో ప్రజలు ఆలోచించి, నిర్ణయం తీసుకోవాలనీ సూర్యాపేట బిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునీత జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం జగదీష్‌రెడ్డికి మద్దతుగా సూర్యాపేటలో గడప గడప ప్రచారానికి శ్రీకారం చుట్టిన సునీతమ్మ 17వ వార్డు చింతలచెరువులో ఇంటింటికి తిరుగుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ, చిన్నారులతో మమేకమౌతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 సార్లు కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపిస్తే సూర్యాపేట నియోజకవర్గానికి , ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. గతంలో రైతులు కరెంటు, ఎరువులు, విత్తనాల కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులకు ఆ పరిస్థితి లేదన్నారు రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ఉన్నారన్నారు. సూర్యాపేటలో మూసి మురికి నీటి నుండి ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ముమ్మాటికి జగదీష్ రెడ్డి గారిదే అన్నారు.2014 ముందు సూర్యాపేట పరిస్థితులను ప్రస్తుతం జరిగిన సూర్యాపేట అభివృద్ధిని ప్రజలు భేరేజీ వేసుకొని ఓటు వేసే విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆశీర్వదించండి అండగా ఉంటాం అన్నారు.

మరోసారి గెలిపిస్తే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3000 అందించనున్నట్లు తెలిపారు. రూ.400కు గ్యాస్ సిలిండర్‌ను అందిస్తారన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా పథకాన్ని అమలుచేయనున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి గారి ని ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ జగదీష్ రెడ్డి గారు కృషి చేస్తారన్నారు. జగదీష్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# స్వాములకు అన్నదానం మహాదానందం

- అయ్యప్ప మాలలు భక్తి భావాన్ని, హిందూ సాంప్రదాయాన్ని పెంపొందిస్తాయి
- జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య

**సూర్యాపేట విశాలభారతి:** పరమ పవిత్రంగా భావించే కార్తీక మాసం మొదటిరోజు మంగళవారం వివిధ దేవతా మాలధారణ స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యముగా భావిస్తున్నానని సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో వివిధ దేవత మాల ధారణ స్వాములకు 45 రోజులపాటు ఐదు లక్షల రూపాయల సొంత వ్యయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పవిత్రమైన కార్తీక మాసంలో మాల ధారణ స్వాములు పవిత్రంగా భోజనం వండి వడ్డించడం అభినందనీయమన్నారు. మాల ధారణ స్వాములకు చేసే అన్నదానం ఎంతో సత్ఫలితాలనిస్తుందన్నారు.అయ్యప్ప మాలలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు హిందూ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్పస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా వాసుదేవ్, అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, కార్యదర్శి ఎలుగురి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, పైడిమర్రి కేశవులు, నరేంద్రుని విద్యాసాగర్, మట్టపల్లి రాధాకృష్ణ, గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి , జె పి టి గురుస్వామి, మిర్యాల సంపత్ మనసాని రామ్మూర్తి, మనసాని నాగేశ్వర్ రావు, మీలా వంశి,రాచకొండ శ్రీను, మంచాల రంగయ్య, భాస్కరాచారి, బజ్జూరి శ్రీనివాసు,నర్సిరెడ్డి,రాజేష్,గజ్జి ఉపేందర్, దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పేరూరులో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ

- 2000 బైకులతో మండలంలో భారీ ర్యాలీ
- బీఆర్ఎస్ పార్టీ లో ప్యాకేజీ నాయకుల మాటలు నమ్మవద్దు
- భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి పోదెం వీరయ్య

**వాజేడు విశాల భారతి:** భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి పోదాం వీరయ్యను గెలిపించడానికి కాంగ్రెస్ దండు కదం తొక్కింది వాజేడు మండలంలో 2000 బైకులతో పూసూర్ బ్రిడ్జి నుండి పేరూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బైకు ర్యాలీకి విశేష స్పందన లభించింది. అధికార బీఆర్ఎస్ పార్టీకి కళ్ళు చెదిరేలా కాంగ్రెస్ శ్రేణులు మండల వ్యాప్తంగా అత్యధికంగా తరలివచ్చి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి పోదెం వీరయ్య అభివాదం చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. కార్యకర్తలతో కలిసి నృత్యాలు చేస్తూ జోరుగా మండలంలో ప్రచారం నిర్వహించారు. తదనంతరం పేరూరు గ్రామంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ చెప్పే గారడి మాటలు ప్రజలు నమ్మొద్దని ఒక్కరికి ఇద్దరికీ దళిత బంధు ఇచ్చి దళితులను మోసం చేశారని అదేవిధంగా కొంతమంది బీసీలకు బీసీ బందు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆయన ఎద్దేవ చేశారు ఈ ప్రాంతంలో ఎంతో కొంత అభివృద్ధి జరిగిందంటే అది కేవలం తుమ్మల నాగేశ్వరరావు బాలసాని వాళ్ళని జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి పొదెం వీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అశేషంగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు కార్యకర్తల స్పందనను చూసి బిఆర్ఎస్ పార్టీకి వాజేడు మండలంలో డిపాజిట్ కూడా రాదని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లతో ప్రజలకు అనేక ఉపయోగలు ఉన్నాయని ఆయన అన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవం

- భవిత విద్యా కేంద్రంలో బాలల దినోత్సవం

**చిట్యాల విశాలభారతి:** భవిత విద్యా వనరుల కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక విద్యార్థులు వివిధ వేష ధారణ వేసుకొని ప్రదర్శన చేశారు. భారతమాత, ప్రిన్సెస్, నెహ్రూ, మహాత్మా గాంధీ, వేష ధారణ వేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు హైదరాబాద్ కు చెందిన ఎన్ఎస్ ఆర్ డెవలపర్ అధినేత నల్లమల్లి శ్రీనివాస్ బహుమతులను, స్వీట్స్ లని అందచేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, ఎల్. డి.ఈ వరలక్ష్మి, ఎంఐఎస్ సరిత, సిఆర్పి జాన్, ప్రవళిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఎదిరించేవారు లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం

- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్
- పలు తండాల్లో జోరుగా సాగిన ప్రచారం

**సూర్యాపేట విశాలభారతి :** సూర్యాపేట నియోజకవర్గం చివ్వెంల మండలం మంగలి తండా, వాల్య తండా, జగన్ తండా గ్రామాలలో మంగళవారం బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి తండాలో జానయ్య యాదవ్ కు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలలో సరైన అభ్యర్థినీ ఎన్నుకొని ఓటు వేయాలని కోరారు.ఓట్లు వేసిన నాయకులను ఎదిరించకపోతే బెదిరించి రాజ్యపాలన చేస్తారని అన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు న్యాయం చేయాలని కోరితే అక్రమ కేసులు బనాయించి మంత్రి జగదీశ్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి జగదీశ్ రెడ్డి ఆగడాలను అరికట్టడానికి నేను మారానని అలాగే మనం మారి మనతోనే మార్పు కోరుకోవాలని సూచించారు.గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గానికి చెందని వారిని కూడా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు గెలిపించారని ఈసారి స్థానికుడైన జానయ్యకు ఓటేసి గెలిపించుకోవాలని కోరారు.సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.అనంతరం 200 మంది బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారి సమక్షంలో బిఎస్పి పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ షేక్ హుస్సేన్ , మధు, నవీన్, శివ, కిరణ్, ఉపేందర్, శ్రీకాంత్, వరుణ్, నగేష్, సునీల్, నాగేశ్వర్, జగన్, వీరు, దసూరు, మహేందర్, వెంకమ్మ, శారద, చావలి, బుజ్జి, కాంతమ్మ, సాలమ్మ, మంగమ్మ, లక్ష్మి, తదితరులు పార్టీలో చేరారు. ప్రచార కార్యక్రమంలో ఐలాపురం సర్పంచ్ బోడబట్ల సునీత శ్రీను, మాజీ ఎంపిటిసి గడ్డం సైదులు, సుంకర బోయిన రాజు, దేశబోయిన సురేష్, చింతకాయల జానయ్య ధరావత్ శంకర్, భానోతు లింగ, శివ, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# సాయి గాయత్రి విద్యాలయలో స్వపరిపాలన దినోత్సవం

**మునగాల విశాల భారతి:** నెహ్రూ జయంతి సందర్భంగా మునగాలలోని సాయి గాయత్రి విద్యాలయలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులై చక్కగా పిల్లలకు విద్యాబోధన చేసి అలరించారు ఈ కార్యక్రమంలో 5 వ 6వ 7వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గాను మండల విద్యాధికారి గాను జిల్లా విద్యాధికారి గాను జిల్లా పరిషత్ చైర్మన్ గాను విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నడిపారు అనంతరం నేటి స్వపరిపాలనా దినోత్సవం లో వారి అనుభవాలను తెలియజేస్తూ తమకే అవకాశం కలగజేసిన పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ అర్వపల్లి శంకర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శంకర్ ఏవో శ్రీ ప్రభాకర్ రెడ్డి మరియు ఉపాధ్యాయలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలోయువకుడికి తీవ్ర గాయాలు


**భద్రాచలంవిశాల భారతి:** భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం మూల నలుపు వద్ద రోడ్డు ప్రమాదం స్థంభవించింది. ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకుడు అతివేగంతో మూలమలుపు వద్ద రావడంతో స్కిడ్ అయిన బండి దీంతో ఎదురుగా వస్తున్న బస్సుకు తగిలిన వైనం. యువకుడికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు



108 వాహనం ద్వారా భద్రాచల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మానవత్వం చాటుకున్న వేముల వీరేశం

**రామన్నపేట విశాల భారతి:** రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నాలికే మారమ్మ అనే మహిళ మరణించారు. వీరి కుటుంబం పేదరికంలో ఉండటంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ద్వారా వేముల వీరేశంకు అందిన సమాచారం మేరకు ఆ కుటుంబానికి ఆమె అంత్యక్రియలకి అయ్యే ఖర్చులు పూర్తిగా తానే ఇస్తానని తెలిపి, ఖర్చులకి సంబంధించి గ్రామానికి చెందిన మండల నాయకులు శంబాల వెంకటేశం దగ్గరుండి అక్కడి కార్యక్రమాలు పూర్తిగా చూసుకోవాలని సూచించగా, ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి అండగా ఉండి అంత్యక్రియలు పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం గ్రామ శాఖ, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, మాజీ సర్పంచ్ శంబాల ముత్తయ్య, కిష్టయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు

# ఓటమి భయం పట్టుకుంది

- రఘున్న గెలుపు - హుజూర్నగర్ అభివృద్ధికి మలుపు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటమి భయాలతో అసత్య ప్రచారాలు
- ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు




**హుజూర్ నగర్, విశాల భారతి:** హుజుర్నగర్ పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో ఏ ఐ ఎఫ్ బి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు గడపగడప తిరుగుతూ ప్రజలకు భరోసానిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పలు వార్డుల్లోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని తాను అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు తీరుస్తానన్నారు. ప్రజలు కూడ మద్దతుని తెలిపి సింహం గుర్తుకే ఓటేస్తామని హామీ ఇచ్చారు. పలు వార్డుల్లోని మహిళలు హారతినిచ్చి ఇలాంటి నాయకుడే ఎమ్మెల్యే కావాలని ఆశీర్వదించి ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజవర్గంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు ఓడిపోతామని భయం పట్టుకుందని, తనపై దుష్ప్రచారలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కుమ్మక్కయి అమ్ముడుపోయే బ్యాచులు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు అని ఎవరేన్ని అసత్య ప్రచారాలు చేసిన ప్రజల ఆశీర్వాదంతో సింహం గుర్తుతో ఎమ్మెల్యేగా గెలుస్తానన్నారు. స్వచ్ఛమైన ప్రజా సేవలు చేస్తుంటే, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ, అవినీతి పాలనలు, స్వార్ధ పాలనలు చేస్తూ అల్ప సంతోషం పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో తను ప్రజా సేవలు చేస్తుంటే వారు భూకబ్జాలు, రౌడీయిజం, గుండాయిజం, పేకాట రాయలను పోషిస్తున్నారని, ప్రజల ఓట్లతో గెలిచి వారిని పట్టించుకోకుండా వారి సొంత అభివృద్ధి చేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇటువంటి నాయకులకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి నియోజవర్గం నుంచి తరిమివేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కిరాయి ఇళ్లలో బిక్కు బిక్కు మంటూ బతకవలసి వస్తుందని ఇన్ని రోజులు ప్రజల్ని పట్టించుకోకుండా అధికారం అనుభవించి ఎలక్షన్ల దగ్గరకు వచ్చేసరికి మన ఇంటికి వచ్చి ఓట్లు అడిగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పలు పార్టీ నాయకులు మనలో మనకు గొడవలు పెడుతున్న, కేసులు పెడుతున్న, పార్టీలను, పార్టీనాయకులను నమ్మవద్దని అన్నారు. పార్టీలకు కొమ్ములు కాసేవారికి ప్రభుత్వ పథకాలు దళిత బంధు, రైతు బంధు అన్ని వారికి అందుతున్నాయని సామాన్యుల పరిస్థితి దుర్భరంగా తయారైందని అన్నారు. తన సింహం గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పార్టీలతో సంబంధం లేకుండా స్వచ్ఛమైన ప్రజాపాలనను చేసి చూపెడతానన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అర్హులైన పేదవారందరికీ కొత్త ఇల్లు నిర్మిస్తానన్నారు. ఒకరు నియోజకవర్గాన్ని నేనే అభివృద్ధి చేశానని, మరొకరు 3500 కోట్లతో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారని అంత గొప్పగా అభివృద్ధి చేస్తే నియోజవర్గం దుమ్ముదులితో, రోడ్లన్నీ గుంతలతో నిండి ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. నీటి వసతిని రోడ్డులు పట్టించుకోని ఈ నాయకులు ప్రజలను ఎలా పాలిస్తారని పిల్లుట్ల రఘు ప్రశ్నించారు. నియోజవర్గంలో ప్రజలందరూ మార్పును కోరుకొని నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలను ఆదుకున్న తనను సింహం గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే గెలిపిస్తే ప్రతి కుటుంబానికి అండగా ఉండి ప్రతి ఒక్కరి సమస్య ఊరి సమస్యను తీరుస్తానన్నారు. గత మూడు సంవత్సరాల కాలం నుంచి విద్య, వైద్య, ఆర్థికంగా ఆదుకుంటూ, నిరుద్యోగులకు భరోసానిస్తూ, అనేక పాఠశాలలను దేవాలయాలను పునర్నిర్మాణం చేస్తూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విగ్రహ ప్రతిష్ట బొడ్రాయి ప్రతిష్టలతో పాటు అన్నదానాలు నిర్వహించాము అని తెలిపారు. తాగునీటి వసతి కోసం అనేక బోర్లు వేయించాము అని అన్నారు. కొన్ని ఊర్లోలో అంబేద్కర్ విగ్రహాలు, మేరీ గుడిలనూ నిర్మించి అన్ని కులలు, మతాలకు సహాయ సహకారాల నుంచి, పండగలను అందరు కలిసిమెలిసి చేసుకునేలా ఒక నూతన సంప్రదాయ ఒరవడని సృష్టించారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు దీటుగా తాను కూడా సొంత మేనిఫెస్టోను పెట్టానని ఎమ్మెల్యే గెలిచి అధికారంలోకి రాగానే రెండు సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్క సమస్యను తీరుస్తానన్నారు. ప్రజలందరూ సహకరించి సింహం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని పిల్లుట్ల రఘు అన్నారు.



## దేవాలయ కరపత్రం ఆవిష్కరణ

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి పట్టణంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ 18వ మండల పూజ మహోత్సవ ఆహ్వానం బ్రోచర్ ప్రారంభించడం జరిగింది గురువారం మండల పూజా ప్రారంభోత్సవం మరియు మహా సుదర్శన హోమం బ్రహ్మశ్రీ శివ కిరణ్ శర్మ చండీ ఉపాసకులు గారిచే అత్యంత వైభవముగా నిర్వహించబడును శుక్రవారం మహా లింగార్చన కార్యక్రమం అత్యంత వైభవముగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెలిదే వెంకటేష్ ఆలయ అధ్యక్షుడు నూనె వెంకన్న సెక్రటరీ దిడ్డి సత్యం కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని ఆలయ మాజీ చైర్మన్లు అయితే రాములు మంచాల ప్రభాకర్ ఆలయ ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ సభ్యులు పాలకుర్తి వేణుమాధవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన కాసాని శ్రీనివాస్

**నడిగూడెం విశాలభారతి:** నడిగూడెం బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుంది. మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసాని శ్రీనివాస్ కు సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కి ఆకర్షితులై నాకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మల్లన్నకు అండగా నిలిచి ఆయన గెలుపు కోసం తమవంతు సహకారం అందిస్తామని కాసాని శ్రీనివాస్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మండవ నాగమణి, మిర్యాల ఆంజనేయులు, మొక్క గోపయ్య, మోత్కూరి రామాచారి, పప్పుల వెంకట నారాయణ, కలకొండ ఏసు, మండవ వెంకటయ్య, మండవ పిచ్చయ్య, కాసాని ఉపేందర్, మొక్క ఉపేందర్, కాసాని రాంబాబు, యరగాని రవి, కాసాని గురవయ్య, కాసాని రాజలింగయ్య తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- డిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య

**కోదాడ విశాల భారతి:** రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రాబోతున్నదని డిసిసి ఉపాధ్యక్షులు, కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డులో జిల్లా కన్వీనర్, అవార్డు ఇన్చార్జ్ కంపాటి శ్రీను ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార సీతయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి చేపట్టిన సంస్కరణలను తెలియజేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కరపత్రాలు పంచుతూ ప్రజలందరికీ వివరించి కోదాడలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ 20వ వార్డు ఇన్చార్జి కాంపాటి శ్రీను, దేగల విజయ్, పాలడుగు సంజయ్, రాయప్ప, గంధం జానీ, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీతోనే బహుజనుల జీవితాల్లో వెలుగులు

- సూర్యాపేట పట్టణ ఇంచార్జ్ గండూరి కృపాకర్
- సూర్యాపేట 19వ వార్డు నుండి భారీగా చేరికలు

**సూర్యాపేట విశాలభారతి:** బీఎస్ పి తోనే బహుజనుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని బీఎస్ పి సూర్యాపేట పట్టణ ఇంచార్జ్ గండూరి కృపాకర్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 19వ వార్డు కు చెందిన 200 కుటుంబాలుబిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బహుజన సమాజ్ పార్టీలో చంద్రు ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణ ఇంచార్జ్ గండూరి కృపాకర్ గారి సమక్షంలో బీ ఎస్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కృపాకర్ మాట్లాడుతూ ప్రజలు చైతన్యమై ఏనుగు గుర్తు కు ఓటు వేసి బహుజన వాదాన్ని గెలిపించాలని కోరారు. పార్టీ లో చేరిన వారికి బీ ఎస్పి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో షాభీర్, శేఖర్, రాములు, సైదమ్మా, రాములమ్మ, రాజు, రమేష్,సోమాలిక, మౌనిక, కవిత లక్ష్మి,విజయ్, మల్లేష్, నాగరాజు ప్రశాంతి, నాగరాజు,నవీన్ పాపయ్య, వెంకటేష్, స్వాతి, బాలాజీ, ఉన్నారు.



## ఎలక్షన్ కోఆర్డినేటర్ గా గురజాల గోపి నియామకం

- పాయం వెంకటేశ్వర్లు గెలుపే లక్ష్యంగా పని చేస్తా

**మణుగూరు విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో మంగళ వారం మణుగూరు మండల మైనారిటి నాయకులు ఎం. డి నూరుద్దీన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో మణుగూరు మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న గురజాల గోపి చేస్తున్న సేవా కార్యక్రమాలు, పార్టీకోసం అహర్నిషలు పార్టీ కోసం కష్టపడిన వ్యక్తిని అదిష్టానం గుర్తించి నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్ గా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలు గుర్తించి నన్ను పినపాక కోఆర్డినేటర్ గా నియమించుటకు సహకరించిన టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డికి, మాజి కేంద్ర మంత్రి రేణుక చౌదరి కి , టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి, డి సి సి జిల్లా అద్యక్షులు పోదెం వీరయ్య కు నాకు సహకరించిన మా మండల కమిటి సభ్యులకు నాయకులకు కార్యకర్యలకు దన్యవాదాలు తెలిపారు. ఈ పదవితో నా మీద మరింత బాధ్యత పెరిగిందని , పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపే లక్ష్యంగా అందరిని కలుపుకొని పోయి పని చేస్తానని ఈ సందర్భంగా తెలియచేసారు. అనంతరం గురజాల గోపిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పులిపాటి పాపారావు, మాలోత్ కిషన్ నాయక్, పింగళ మాదవరెడ్డి, యువ నాయకుడు కొరివి శేఖర్ పాల్గొన్నారు.



## ప్రజల మనిషి ఎమ్మెల్యే బొల్లం ను గెలిపించండి

- కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు

**కోదాడవిశాల భారతి:** అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉండే ఎమ్మెల్యే బొల్లం కావాలో నెలకు, రెండు నెలలకు ఒకసారి వచ్చే టూరిస్టు నాయకులు కావాలో ప్రజలే తేల్చుకోవాలని కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 28, 29 వార్డుల్లో పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, కౌన్సిలర్ వంటిపులి రమా, శ్రీనివాసులతో కలిసి గడప,గడపకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవుల రామారావు మాట్లాడుతూ గ్యారంటీ లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అటువంటి పార్టీ చెప్పే మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. గతంలో ఎమ్మెల్యేను కలవాలంటే ప్రజా ప్రతినిధులమైన తామే కోదాడ నుంచి ఎంతో ఖర్చు భరించి కారులో హైదరాబాదుకు వెళితే రెండు, మూడు రోజుల తర్వాత వారి దర్శనం దొరికేదని మరి సామాన్యుల పరిస్థితి ఏంటో ఒక్కసారి అర్థం చేసుకోవాలన్నారు. కోదాడలో నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని తెలిపారు. తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని జరగనున్న ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు అత్యధిక సంఖ్యలో ఓట్లు వేసి ఎమ్మెల్యేగా బొల్లం ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, గడియారం శ్రీను, సుంకర అభిదర్ నాయుడు, గంధం రాము, ఉమా తదితరులు పాల్గొన్నారు.



## వైద్య క్యాంప్ నిర్వహించిన వాకర్స్ క్లబ్

- పి నాగభూషణం డిఎస్పీ సూర్యాపేట

**సూర్యాపేట విశాలభారతి:** వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ ఆధ్వర్యంలో హెల్త్ పై హాస్పిటల్ వారి సౌజన్యం తో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించటం అభినందనీయం అని సూర్యాపేట డిఎస్పీ పి. నాగభూషణం అన్నారు.మంగళవారం వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ ఆధ్వర్యంలో హెల్త్ పై సౌజన్యం తో ఉదయం 6 గంటల నుండి ఉచిత సుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 170 మందికి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం మాట్లాడుతూ ఈ వత్తిడి తో కూడుకున్న జీవితం లో చిన్న తనం నుండే సుగర్, బిపి లకు గురైవుతున్నారని ఆయన అన్నారు.సరైన ఆహారం తీసుకోక పోవడం, క్రమం తప్పకుండా వ్యాయమం చేయక పోవడం వల్ల ఆనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని క్రమం తప్పకుండా వాకింగ్ తో పాటు యోగ వ్యాయామం చేయడం వల్ల ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు.ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ సభ్యులకు ఉచిత పరీక్షలు నిర్వహించిన హెల్త్ పై మల్టిపర్పస్ హాస్పిటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 170 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో హెల్త్ పై హాస్పిటల్ నిర్వాహకులు మతకాల చలపతిరావు, వాకర్స్ క్లబ్ సభ్యులు రేపాల శ్రీనివాస్, నెమ్మాది వెంకటేశ్వర్లు, అంకటి వెంకన్న, సోంల నాయక్, జాని నాయక్, మురళి,అక్కినపల్లి రాము, ఉదయ్, మామిడి వెంకన్న, సైదయ్య ,కోట గోపి, పిన్నని శోభన్ బాబు,వీరన్న, శ్రీనివాస రెడ్డి,సైదులు, మన్సూర్,గుడిపూడి నాగరాజు,,ఉత్తేజ్ కుమార్,అరవింద్, టీ. రామయ్య,నర్సయ్య లతో పాటు మహిళా సభ్యురాల్లు రేపాల మంజుల, దుర్గరాణి, మల్లీశ్వరి,అరుణ ,కాంతమ్మ ,చంద్రకళ, ఉమా,విజయలక్ష్మి, కొనకంచి శ్రీనివాస్,ఖాదర్ సాహెబ్,కృష్ణారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఉచిత సుగర్, బిపి పరీక్షలు నిర్వహించి న వాకర్స్ క్లబ్ సభ్యులను పలువురు అభినందించారు.



## బిఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఘనంగా సన్మానం

**భువనగిరి విశాల భారతి:** ఏఆర్ గార్డెన్ లో కౌన్సిలర్ మైనార్టీ జిల్లా నాయకులు కాజా అజీముద్దీన్ పహాడి నగర్ కు చెందిన నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గారికి సన్మానం చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 21సంవత్సరాలనుండి తెరాస లో సభ్యత్వం తీసుకొని కేసీఆర్ నాయకత్వం లో పనిచేస్తున్నందుకు కేసిఆర్ భువనగిరి ఎమ్మెల్యేపైళ్ల శేఖర్ రెడ్డి తెరాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల వెంకటేశ్వర్ రావు గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు చింత వెంకటేశ్వర్ రెడ్డి చందుపట్ల వెంకటేశ్వరరావు మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి జడల అమరేందర్ రెడ్డి అమరేందర్ గౌడ్ కొలుపుల అమరేందర్ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు వైస్ చింతల కృష్ణయ్య పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్ బబ్లు, జాంగిర్ బురానుద్దీన్ రహీం అడ్వకేట్ షైక్ అహ్మద్ ఎండి మోయిజోద్దీన్ ఎండి భాష షాహిద్ అజీమ్ హబీబుల్ రెహమాన్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణం స్వగృహంలో గోవర్ధన పూజ

**భువనగిరి విశాల భారతి:** పట్టణంలోని పసుపునూరి నాగభూషణం గారి గృహములో గోవర్ధన పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా ఈ శబ్దలతో అన్ని రకాల ప్రసాదాల నైవేద్యంతో అలంకరణ నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొనడం జరిగింది.





# గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎవరు అడ్డుపడ్డారని పూర్తి చేయలేదు?

**సైదాపూర్, విశాల భారతి:**గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఎవరు అడ్డుకున్నారని, ఎందుకు పూర్తి చేయలేక పోయారని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నం మంగళవారం చిగురుమామిడి మండలంలోని రేకొండ, బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, కొండా పూర్, సుందర గిరి, నవాబు పేట్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి సిఎం వైఎస్ రాజ శేఖర్ రెడ్డి ఈ ప్రాంత రైతాంగ సమస్యలు తీర్చేందుకు, వారి గుండె లబ్ డబ్ లబ్ డబ్ కు అనే బదులు, వరద నీటి కాలువ అని కొట్టుకుంటుందని, గౌర వెల్లి ప్రాజెక్టు కు శంకుస్థాపన చేసి 70% పూర్తిచేస్తే, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో స్థానిక అసమర్థత ఎమ్మెల్యే ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరీవర్చబోయే ఆరు గ్యారెంటీ పథకాలను పొన్నం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పొన్నంతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, సిపిఐ నాయకులు చాడ శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బోయిని అశోక్, బోయిని సృజన్, మాజీ జెడ్పిటిసి అందె స్వామి, గూడెం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిదులు ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఠాకూర్ నరేందర్ సింగ్, షాబొద్దీన్, కాంతాల మహిపాల్ రెడ్డి, మేకల పరశురాములు, బోయిని వేణు, పూదరి వేణు గోపాల్, గాదె పాక సునీల్, మాచమల్ల రమణయ్య, కాన వేని శివ కుమార్, ఎనగందుల లక్ష్మణ్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వడియాల సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొన్నం అభిమానులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికల ప్రవాహం

**చేవెళ్ల, విశాలభారతి:** చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం, యెంకెపల్లి బిఆర్ఎస్ గ్రామం నాయకులు 150 మంది కాంగ్రెస్ పార్టీలొ చేరారు. యెంకెపల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుమహిపాల్ రెడ్డి, యాదగిరి గౌడ్, ముకుంద రెడ్డి, రాఘవేందర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వీరారెడ్డి, కుమార్ గౌడ్, నిరంజన్ గౌడ్, రవీందర్, చింటూ, మల్లారెడ్డి, యాదిరెడ్డి, సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మయ్య, అనిల్, మురళి, చిన్న వీరరెడ్డి, సురేందర్, జనార్దన్, నర్సిములు, మల్లన్న, ఈశ్వర్ రెడ్డి, కాంత్ రెడ్డి, విట్టల్, విట్టలయ్యగౌడ్, శేఖర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, తదితరులకు చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి

- **కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి పెట్టుబడి సాయం 15వేలు అందిస్తుందని బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం జాన్కంపేట్, సాహెబ్ పేట్, భీమ్‌గల్ మండలం కారేపల్లి, దేవక్కపేట్, తాళ్ళపల్లి, రాహత్ నగర్ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరు చెప్పి రైతులకు రావాల్సిన అన్ని సౌకర్యాలను రాకుండా మోసం చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు పేరుతో రైతుల దగ్గర నుండి డబ్బులు దోచుకుంటుదని ఆరోపించారు. ఈసారి కాంగ్రెస్ పార్టికి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

- **బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ చేయూత**

**మందమర్రి టౌన్, విశాల భారతి:**మందమర్రి పట్టణంలోని పాలచెట్టు పంచముఖి ఆలయం సమీపంలో మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. గండికోట రవి కూలిపని చేస్తూ బార్య ముగ్గురు కూతుర్లతో కలిసి జీవనం సాగిస్తున్నారు. మంగళవారం కుటుంబ సభ్యులు అందరూ ఎలక్షన్ ప్రచారం పాల్గొన్న తరుణంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి పూర్తి స్థాయిలో ఇల్లు మొత్తం కాలిపోవడంతో కట్టు బట్టలతో రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న బాల్క సుమన్ బాధిత కుటుంబానికి అండగా నిలవాలని బీఆర్ఎస్ నాయకులకు తెలపడంతో వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకుని వారి కుటుంబానికి ముప్పై వేల ఆర్థిక సహాయం అందించి, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి స్థాయిలో పరిహారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబిజికేస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, మేడిపల్లి సంపత్, పట్టణ ఇంఛార్జి బత్తుల శ్రీనివాస్, జిల్లా నాయకులు నలువల సమ్మయ్య యాదవ్, సంపత్, మద్ది శంకర్, కుమార్, సురేందర్, పల్లె నర్సింగ్ తదతరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చిట్యాల విశాలభారతి:** జాతీయ రహదారి 65 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండలం, కిష్టసముద్రం గ్రామంకి సల్లగుండ్ల సైదులు మరణించడం జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సోమవారం రోజు హైదరాబాదు నుండి TS07FL6110 నెంబర్ గల బజాజ్ పల్సర్ బైక్ పై తన స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో రోడ్డుపై TS 12UD3376 నెంబర్ గల పాల ట్యాంకర్ డ్రైవర్ తన లారీని ఎలాంటి సిగ్నల్స్ వేయకుండా నిర్లక్ష్యంగా రోడ్డుపై ఆపి ఉంచడం వలన మృతుడు లారీని వెనుక నుండి ఢీకొట్టడం వల్ల తీవ్రంగా గాయపడడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.



మృతుని భార్య సల్లగుండ్ల నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ చెప్పే దొంగ హామీలు నమ్మి మోసపోకండి

- **పనిచేసిన వారికి ఓటేసి అభివృద్ధిని కొనసాగించుకోవాలి**



**బాల్కొండ, విశాల భారతి:** కాంగ్రెస్‌కు వేసే ఓటు తెలంగాణలో 24 గంటల కరెంటుకు చేటు అని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలం వెల్కటూరు,సావెల్,చాకిర్యాల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ కర్ణాటకలో ఎన్నికల్లో హామీ ఇచ్చి కూడా వ్యవసాయానికి సరిపడా కరెంటు ఇవ్వలేక,రైతులచే నిరసనలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తెలంగాణలో కూడా చాలీ చాలని కరెంటు కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ హయాంలో కాకతీయ కాలువ నీటి కోసం రైతులు పడ్డ ఇబ్బందులు మరిచిపోలేమన్నారు. సావెల్,చాకిర్యాల్ విద్యుత్ సబ్ స్టేషన్ కోసం గ్రామాల రైతులు యాభై ఏండ్లుగా చెప్పులు అరిగేలా తిరిగినా తనకంటే ముందు పనిచేసిన వారు ఏమీ చేయలేకపోయారన్నారు. ఎమ్మెల్యేగా తాను ఎన్నికైన అనతి కాలంలోనే సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా విన్నవించి నూతన సబ్ స్టేషన్లు నిర్మించి ఈ రెండు గ్రామాల కల నెరవేర్చానన్నారు. ఈ గ్రామాలు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాయని గుర్తు చేశారు. ఈ మూడు గ్రామాల్లో అడిగినవి,అడగనవి ఎన్నో పనులు చేసి పెట్టానన్నారు. కొత్తగా బీడీ పీఎఫ్ వచ్చిన వారికి ఈసారి ప్రభుత్వం ఏర్పడగానే బీడి పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ,మండల నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు భరోసానివ్వని రాజకీయపార్టీలు

**మంచిర్యాల, విశాల భారతి:** సార్వత్రిక ఎన్నికల పుణ్యమా అని ప్రచారాలను ముమ్మరం చేసిన రాజకీయ పార్టీలన్నీ సింగరేణి కార్మికుల ఉసెత్తడం లేదు. గనులపై ప్రచారాలను యాజమాన్యం నిషేధించడంతో కార్మికుల దగ్గరకు వెళ్లే అవకాశాన్ని రాజకీయ పార్టీలు కోల్పోయాయి. గతంలో ఇచ్చిన ఇన్కమ్ టాక్స్ రద్దు సొంత ఇంటి కల భూగర్భ గనులను నెలకొల్పడం ఉపాధి అవకాశాలు కల్పించడం ఇలాంటి హామీలను పరిష్కరించకపోవడంతో కార్మికుల్లో నిరసన వ్యక్తం అవుతోంది. ఈసారి కూడా రాజకీయ పార్టీలు కార్మికుల ఓట్లు పొందడం కోసం ఎలాంటి ప్రయత్నం చేస్తారో ఇప్పటికీ అంతు పట్టడం లేదు. ప్రధానంగా భూగర్భ గనులు ప్రారంభిస్తేనే ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుంది. కానీ ఏ పార్టీ కూడా సంస్థ కోసం నోరు మెదపకపోవడం చూస్తుంటే సింగరేణి ఓట్లు ఈ పార్టీలకు అవసరం లేదా అన్న నిరసన కార్మికుల నుండి వ్యక్తమవుతున్నది. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు తమ తమ మేనిఫెస్టోలలో సింగరేణి కార్మికులకు సంబంధించిన హామీలను చేర్చాలని కార్మికులు కోరుతున్నారు.



# మిషన్ భగీరథ కాదు కమీషన్ భగీరథ

- **మంత్రి ప్రశాంత్ రెడ్డికి ప్రతీ పనిలో 30 శాతం కమీషన్**

**బాల్కొండ, విశాలభారతి:** మంత్రి ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన ప్రతీ పనిలో 30% కమిషన్ తీసుకున్నాడని బాల్కొండ బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆమె బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం బాచన్ పల్లి, పిప్రి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలేటి అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ బాచన్ పల్లి, పిప్రి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికి శాశ్వత ఉపాధ్యాయులు లేరని మండిపడ్డారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించలేని చేతకాని అసమర్థ మంత్రి ప్రశాంత్ రెడ్డి అని విమర్శించారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ గా ఉండి మంత్రి ప్రశాంత్ రెడ్డి భారీగా కమిషన్లు తీసుకున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో కనీస సౌకర్యాలు సీసీ రోడ్లు,డ్రైనేజీలు కూడా లేవని విమర్శించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనని విమర్శించారు. బాల్కొండలో బిజెపికి ఒక్కసారి అవకాశం ఇస్తే ఎప్పుడు చూడనంత అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, ఊమండల అధ్యక్షుడు ములిగే మహిపాల్, లక్ష్మణ్, చందు,లింబన్న, రవీందర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల కాంగ్రెస్ నాయకుల గొప్ప మనసు

**చేవెళ్ల, విశాలభారతి:** చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామానికి చెందిన షాబాద్ అనంతయ్య ఇల్లు రెండు రోజుల క్రితం కరెంట్ షార్ట్ సర్క్యూట్ కి గురై ఇల్లుతో పాటు నిత్యావసర సరుకులు, వస్తువులు కాలిపోయాయి. దీంతో అనంతయ్య కుటుంబం రోడ్డున పడడంతో గ్రామ మాజీ సర్పంచ్ దావల్లారి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం ఛైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌ండ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ తదితరులు ఆయనకు ఆర్థిక సాయం కింద రూ. 25వేలు అనంతయ్య కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఓబిసీ సెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాభాకర్, మండల యూత్ అధ్యక్షులు మద్బెల శ్రీనివాస్, నాయకులు ఎర్ర గోపాల్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడి తదితరులు ఉన్నారు.

# అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

**ఆర్మూర్, విశాల భారతి:**రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మంగళవారం పలు గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో వెల్లడించారు. యువకులు బైక్ ర్యాలీలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రచారంలో మాట్లాడుతూ 2018లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని నిరుద్యోగులను చెడు వ్యాసాల వైపు మళ్ళించారని నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేశారని విమర్శించారు. బోర్గం (కే), దాస్ నగర్, గాంధీనగర్, ఏలియా నాయక్ తండ ,దుర్గ నగర్, సింగంపల్లి ,తాండాలలో ప్రచారంలో మహిళలు బ్రహ్మరథం పట్టారు. రానున్న ఎన్నికలలో వినయ్ రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు.





# బీజేపీకి బయపడి ఇద్దరు ఒక్కటయ్యారు

**నారాయణఖేడ్, విశాల భారతి:**ఖేడ్ లో బీజేపీ పార్టీ ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల లీడర్లు ఒక్కటయ్యారని ఖేడ్ బీజేపీ పార్టీ అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప అన్నారు. రెండు పార్టీలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని సంగప్ప ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంగ్టి మండలంలో సంగప్ప ప్రచారం నిర్వహించారు. బీజేపీ పార్టీ అభ్యర్థికి ప్రజల ఊహించని స్పందన వస్తుందని, ఒక్కసారి ఛాన్స్ ఇచ్చి చుడండని అయన అన్నారు. తనను గెలవలేక అన్నదమ్ములు ఒక్కటయ్యారని, అవినీతి పరులను ఆరడుగుల లోతులో పాతి పెట్టాలన్నారు. ఖేడ్ లో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అవినీతి, అరాచకాలు, భూ కబ్జాలు అధికం అయ్యాయని ప్రజలు అలోచించి ఓట్లు వెయ్యాలన్నారు. రెండు పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలనీ సంగప్ప పిలుపునిచ్చారు. ఇందులో బీజేపీ లీడర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీవన్నీ స్కామ్ లే

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎటువంటి అభివృద్ధి చేయలేదని, కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. మంగళవారం నారాయణ పేట నుండి సాయిబాబా ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పది సంవత్సరాలుగా నారాయణఖేడ్ పట్టణంలో కనీసం బైపాస్ రోడ్డును కూడా వేయలేదని, పట్టణంలో కట్టిన మోరీలన్నీ క్వాలిటీ లేకుండా కట్టారని పరిపాలనను గాలికి వదిలేసిన సొంత లాభం కోసం ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంజీవ్ రెడ్డికి భారీ మెజార్టీతో విజయం అందించాలని, అందుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్నటువంటి ఆరు గ్యారెంటీలను రైతు రుణమాఫీని ఖచ్చితంగా అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని అన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల్లో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పొన్నం ప్రభాకర్ ను గెలిపించండి

- **సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు**

**సైదాపూర్, విశాల భారతి:**మండలంలోని సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను బారి మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భద్రబాబు అన్నారు. పొన్నం ప్రభాకర్ ప్రచారం సర్వాయి పేటలో ప్రారంభించబడి జాగిరి పల్లిలో ముగుస్తుంది. అందుకోసం ఇందులో సిపిఐ ప్రచార కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ కమిటీలో ఓజ్జ కొమురయ్య, జడల రాజేశం, ఒడునాల వెంకటేష్, పుట్ట సంపత్, నలువాల రవి, కొమ్ముల సమ్మయ్య, భాషవేణి శ్రీనివాసులను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ కమిటీకి సమన్వయ కర్తగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కంది రవీందర్ రెడ్డి వ్యవహారిస్తారని తెలిపారు. కావున కమ్యూనిస్టూ కార్యకర్తలు పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కార్యకర్తలను కోరారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికులగా పనిచేయాలి

- **టీపిసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**శాలిగౌరారం, విశాలభారతి:** రాబోయే ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల వలె పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకరావడానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని టీపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో శాలిగౌరారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీ ఇంచార్జ్ ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గంలో మందుల సామెల్ ను గెలిపించే బాధ్యత బూత్ కమిటీలదేనని అన్నారు. సామెల్ ను అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు పెరిగాయని , ఇదే ఊపుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఈ 15 రోజులపాటు పనిచేసి భారీ మెజార్టీతో సామేల్ ను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అసెంబ్లీ ఎన్నికల చైర్మన్ అన్నెబోయిన సుధాకర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సమరం రెడ్డి శంకర్ రెడ్డి, గూని వెంకటయ్య, బండపల్లి కొమరయ్య, నోముల జనార్ధన్ ,వేముల గోపినాథ్ , మంగళదుడ్ల శ్రీను,భూపతి వెంకన్న, పెరుమాండ్ల నరేష్, లోడంగి మహేష్, పాకాల సతీష్,కట్లకుంట్ల రమేష్, కుర్ర లింగయ్య, బెల్లి వీరభద్రం, అల్లి సైదులు ,శంకర్ మండల నాయకులు,బూత్ కమిటీ ఇంచార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

- పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణంలో పలు పాఠశాలల్లో భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో మంగళవారం రోజున నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా కూడా జరుపుకోవడానికి గల కారణాలను చిన్నారులకు వివరించడం జరిగింది విద్యార్థులందరికీ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ అధ్యాపక బృందం నమ్ముల ఆనంద్ కుమార్, బత్తుల కన్నయ్య, పెద్ది పద్మ, షమీం ఉన్నిసా బేగం, యాకారి యాదయ్య, ఎస్ జ్యోతి, వి సుధారాణి, జుబేదా, స్వాతి, ధనలక్ష్మి, రమాదేవి, మౌనిక, ప్రసన్న, ఆసియా, ఎస్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

**భవిత కేంద్రంలో బాలల దినోత్సవం.....**

చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల భవిత సెంటర్లో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించు కొని బాలల దినోత్సవాన్ని గ్రీన్ గ్రోవ్ స్కూల్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ గ్రో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, భవిత ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్లీవమ్మ , బాదం బిక్షపతి, విజయలక్ష్మి, గ్రీన్ గ్రోవ్ ఉపాధ్యాయులు అనిత , ఎం డి నేహా, గంగపురం రాము , కూనురు మధు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**అంగన్వాడీ కేంద్రంలో...**

చిట్యాల పట్టణ కేంద్రం సంతోష్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి అంగన్వాడీ టీచర్లు జ్యోతి శోభారాణి లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.చిన్నారులు వివిధ వేషధారణలో అలరించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇండ్లు నిర్మిస్తా

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి**

**ఆర్మూర్, విశాల భారతి:** రానున్న ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన వెంటనే పేద ప్రజలకు ఇండ్లు నిర్మిస్తానని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం నందిపేట్ మండలంలోని ఆంధ్ర నగర్ ,జోజిపేట్ రైతుపారం గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల పరిపాలనతో ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు విసుకు చెందారని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జీవన్ రెడ్డి విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయి రెడ్డి ,రవి, శీను, తదితరులు పాల్గొన్నారు.



# న్యూ విజన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**కోదాడ,విశాలభారతి:** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని న్యూ విజన్ పాఠశాల డైరెక్టర్ కార్తీక్ రాజా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ అన్నారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు వివిధ వృత్తులకు సంబంధించిన వేషధారణతో చిన్నారులు ఆకట్టుకున్నారు. అనంతరం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు చిన్ననాటి నుండి సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు.

**తొర్రూర్,విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభ తొర్రూర్ లోని మహబూబాబాద్ రోడ్ లో బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయడం 11వ వార్డు అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్ అధ్యక్షతన వార్డు కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి నాగరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, మహిళలు,ప్రజలు సభకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వార్డ్ ఇన్చార్జి గడ్డం ఉదయ్, బిఆర్ఎస్ 11వ వార్డు ప్రధాన కార్యదర్శి మండల సోమన్న, రెడ్డబోయిన అశోక్, సీనియర్ మహిళ నాయకురాలు మడిపెద్ది సైదమ్మ, సమ్మక్క, ఇండ్ల సమ్మక్క, రజిత, రాణి, పద్మ, మంజుల, ముఖ్య నాయకులు భైరబోయిన వెంకటయ్య. ఫైండ్ల వెంకటయ్య, మడిపెద్ది భద్రయ్యసోమసుందరం,వెంకన్న, శ్రీను, అశోక్, రామన్న, రమేష్, సోమన్న, వేణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ప్రజలు ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

**సమస్యాత్మక ప్రాంతాలలో పటిష్టమైన భద్రత**

**మంచిర్యాల, విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జైపూర్ ఏసీపీ మోహన్ అన్నారు. చెన్నూర్ రూరల్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించగా జైపూర్ ఏసీపీ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రజలు తమ ఓటు వేయాలన్నారు. పోలింగ్ రోజున సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కవాతులో చెన్నూర్ రూరల్ సీఐ విద్యా సాగర్, చెన్నూర్ టైన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, కోటపల్లి ఎస్ఐ సురేష్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు, భీమారం ఎస్ఐ రాజవర్ధన్, టి ఎస్ ఎస్ పి సిబ్బంది, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



# యూనివర్సిటీల సమస్యలపై అన్ని పార్టీలు డిక్లరేషన్ చెయ్యాలి

**తెలంగాణ యూనివర్సిటీల జేఏసీ చైర్మెన్ సీమర్ల.విజేందర్ రెడ్డి**

**సికింద్రాబాద్,విశాలభారతి:** యూనివర్సిటీల తరపు నుంచి యూనివర్సిటీలో పనిచేస్తున్న ఉద్యో గుల గురించి విద్యార్థుల గురించి మరియు ఉన్నత విద్య అందించడానికి అన్ని రాజకీయ పార్టీలు తమ సమస్యలను తమ తమ రాజకీయ మానిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ యూనివర్సిటీ జెఎసి చైర్మన్ సీమర్ల. విజేందర్ రెడ్డి కోరారు.మంగళవారం ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట అయిన పోస్టర్స్ విడుదలచేశారు. యూనివర్సిటీలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ఉచిత వసతి కల్పించాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులన్నింటినీ రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని,యూనివర్సిటీలో రెగ్యులర్ మరియు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో పని చేస్తున్న కాంట్రాక్టు ప్రొఫెసర్లను మరియు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. యూనివర్సిటీలలో పని చేస్తున్న పర్మినెంట్ ప్రొఫెసర్లకి మరియు ఉద్యోగులకు పాత పెంక్షన్ స్కీములను అమలు చేయాలని కోరారు. యూనివర్సిటీలలో పనిచేస్తున్న రెగ్యులర్ కాంట్రాక్టు ప్రొఫెసర్లకి మరియు ఉద్యోగులకు హెల్త్ కార్డులను ఇవ్వాలని సూచించారు. యూనివర్సిటీలలో పని చేస్తున్న పర్మనెంట్ ప్రొఫెసర్లకి 7వ సవరణ పే స్కేల్ బకాయిలను చెల్లించాలి, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్స్ పెంచాలని తెలంగాణ యూనివర్సిటీల జేఏసీసీమర్ల విజేందర్ రెడ్డి కోరారు.కార్యక్రమంలో ఎ.అశోక్,రామలింగయ్య. విద్యార్థులు,ఎండ్. ఖాన్,ఓంకార్,నాగవేణి పాల్గొన్నారు.



# బౌరంపేట్ లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**కుత్బుల్లాపూర్, విశాల భారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డి గెలుపుకు మద్దతుగా గెలుపుకు భారీగా ప్రచారం నిర్ణయించిన బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాది రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ చైర్మన్ పొంచి మహేష్ దుండిగల్ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ అరకల విజయ్ గౌడ్ దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ చైర్మన్ చింతకింది సురేష్, నర్సారెడ్డి గారి బాల్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైండ్ల దయానంద్ మిద్దెల సీతారాం రెడ్డి మరియు ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

# 'ఆరోగ్యశ్రీ' ని గాలికి వదిలేసిన ప్రభుత్వం

- ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి
- బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని పిలుపు



**ఎల్బీనగర్ , విశాల భారతి:** విద్య, వైద్యం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాల్సిన ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎల్బీనగర్బీజేపీ అభ్యర్థి సామ రంగా రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన చైతన్యపురిలో కార్పొరేటర్ రంగ నర్సింహ్మా గుప్తాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యంపై ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సామ మండిపడ్డారు. మోసపూరితమైన ఆలోచనతో నెరవేర్చలేని వాగ్దానాలతో ఎల్బీనగర్ ప్రజలను మోసం చేస్తున్నారని.. ఇది ఎక్కువ కాలం సాగదని సామ రంగారెడ్డి హెచ్చరించారు. సంక్షేమం, అభివృద్ధి పేదల చెంతకు చేరాలంటే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని..ఎల్బీనగర్లో తనని గెలిపించాలని ప్రజలను కోరారు.




# మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

- అసోసియేషన్ మీటింగ్స్ కోసం స్థలం కేటాయింపు
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**ఎల్బీనగర్, విశాల భారతి:** మెకానిక్స్ అంటేనే శ్రమజీవులు అని, వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎల్బీనగర్‌నియోజకవర్గంలోని చింతలకుంట పల్లవి గార్డెన్స్ లో నియోజకవర్గ టూ వీలర్స్ మెకానిక్స్, ఆటో మొబైల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనానికి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మాట్లాడిన అసోసియేషన్ మెంబర్లు సుధీర్ రెడ్డి కి ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. ఎల్బీ నగర్‌నియోజకవర్గ అభివృద్ధి సుధీర్‌రెడ్డితోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని ట్రాఫిక్ ఫ్రీ సిగ్నల్ గా సుధీర్ రెడ్డి తీర్చిదిద్దారని గుర్తు చేశారు. అలాగే పలు సమస్యలను ప్రస్తావిస్తూ అర్హులైన నిరుపేద మెకానిక్ వారికి డబుల్‌బెడ్ రూమ్స్ ఇప్పించాలని కోరారు. అలాగే కస్టమర్‌వెహికల్స్ ట్రయల్ కోసం వెళ్లే టైమ్‌లో ట్రాఫిక్ పోలీసులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.. ట్రాఫిక్ పోలీసులకు కూడా పలు సూచనలు ఇవ్వాలని కోరారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మెకానిక్స్ అసోసియేషన్ మీటింగ్ కోసం స్థలం కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్, జనరల్ సెక్రటరీ నరేందర్ యాదవ్, జగన్ గౌడ్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ నియోజకవర్గ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**బంజారా కాలనీలో బీఆర్ఎస్‌లో చేరిన 100 మంది యువకులు**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ, చుట్టు పక్కల కాలనీకి చెందిన ఇతర యువకులు, మహిళలు సుమారుగా 100 మంది మంగళవారం స్థానిక బీఆర్ఎస్‌యూత్‌లీడర్‌శ్రీకాంత్ ఆధ్వర్యంలో సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. సుధీర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన వారు మాట్లాడుతూ మా మద్దతు సుధీర్ రెడ్డికి తప్పకుండా ఉంటుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని సుధీర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్థానం లేదని తెలిపారు. ఇతర పార్టీల వారి మాటలు నమ్మి మోసపోవొద్దు అని తెలిపారు. సంక్షేమం,అభివృద్ధికి పట్టం కట్టాలి అని తెలిపారు. ప్రజల మద్దతు బీఆర్ఎస్‌పార్టీకే అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధికి మీ తోడ్పాటు అందించాలని సుధీర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, మల్లేశ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కష్టమే!



- 5 గ్యారెంటీల అమలులో ఫెయిల్
- బీఆర్ఎస్ కూడా అట్టర్ ఫ్లాప్
- ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితి లేదు
- మూడో స్థానంలో బీఆర్ఎస్
- కర్ణాటక ఎమ్మెల్యే చంద్రప్ప

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
మరో ఆరు నెలల్లో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో లేదో తెలియదని, ఆ పార్టీలో 5 గ్రూపులు ఉన్నాయని కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే చంద్రప్ప సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమాజిగూడలోని బీజేపీ మీడియా సెంటర్ లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ 5 కేజీల బియ్యం అట్టర్ ఫ్లాప్ అయిందని విమర్శించారు. విద్యానిధి కింద 3 వేలు, ప్రతి మహిళకు ప్రతి నెల 2 వేలు ఇస్తామన్నారని కానీ నేటి వరకు ఇవ్వలేదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ చెప్పిన 5 గ్యారెంటీలు ఇంప్లిమెంట్ చేయట్లేదని, ఇవన్నీ చెప్పి 6 నెలలు దాటిందని అన్నారు. ప్రజలు మరోసారి మోసపోవద్దని, కర్ణాటకలో కాంగ్రెస్ పాలన ఎలా ఉందో మీ స్నేహితులను అడిగి తెలుసుకోండని పిలుపునిచ్చారు. వాళ్ళను గ్యారెంటీలు ఇవ్వమని ఎవరు అడిగారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జేడీఎస్, బీజేపీ 25 ఎంపీ స్థానాలు గెలుస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అన్ని సకాలంలో సాధ్యమవుతాయని, బీజేపీని గెలిపిస్తే మంచి జరుగుతుందని ప్రజలు కూడా భావిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అట్టర్ ఫ్లాప్ అయిందని, ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమవుతుందని జోస్యం చెప్పారు.



# 'సైంధవ్' చిల్డ్రన్స్ డే స్పెషల్ పోస్టర్


విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్‌మార్క్ చిత్రం 'సైంధవ్' 2024లో విడుదలవుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లలో ఒకటి. వెరీ ట్యాలెంటెడ్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. ఈ రోజు చిల్డ్రన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్ ని విడుదల చేశారు. పోస్టర్ లో బేబీ సారాని బైక్ పై స్కూల్ కి తీసుకెళ్తూ చిరునవ్వుతో కనిపించారు వెంకటేష్. ఇది చిల్డ్రన్స్ డే కి పర్ఫెక్ట్ పోస్టర్ గా అందరినీ అలరించింది. ఇప్పటికే విడుదలైన 'సైంధవ్ టీజర్ కు నేషనల్ వైడ్ గా ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. శైలేష్ కొలను, వెంకటేష్‌ని మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవతార్‌లో ప్రెజెంట్ చేశారని ప్రశంసలు అందుకున్నారు. నవంబర్ 21న సినిమా ఫస్ట్ సింగిల్‌రాంగ్ యూసేజ్‌ని లాంచ్ ద్వారా మ్యూజికల్ జర్నీని కిక్ స్టార్ట్ చేయనున్నారు మేకర్స్. సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ ఈ చిత్రం కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి గ్రాండ్ గా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, గ్యారీ బిహెచ్ ఎడిటర్.



# ఎన్టీఆర్‌కు జోడీగా కియారా?

జూనియర్ ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ ఇండస్ట్రీలోకి వార్ 2 సినిమా ద్వారా అడుగు పెట్టబోతున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ సినిమాకు సీక్వెల్ గా రాబోతున్న ఈ ప్రాజెక్టుపై అంచనాలు అయితే మామూలుగా లేవు. బ్రహ్మాస్త్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ కూడా ఇప్పటికే మొదలయ్యింది. ఎన్టీఆర్ హృతిక్ రోషన్ ఇద్దరు షూటింగ్లో అయితే పాల్గొన లేదు. కానీ దర్శకుడు మాత్రం కొన్ని కీలకమైన సన్నివేశాలను షూట్ చేస్తున్నాడు. ఇక ఎన్టీఆర్ మాత్రం డిసెంబర్ నెలలో షూటింగ్లో పాల్గొనే అవకాశం ఉండటట్లుగా తెలుస్తోంది. అయితే పూర్తిస్థాయిలో నటీనటులు కూడా దర్శకుడు ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది.ఇక ఎన్టీఆర్ నెగటివ్ షేడ్ లో పవర్ఫుల్ విలన్ గా కనిపిస్తాడు అని కూడా గాసిప్స్ వస్తున్నాయి. అతనికి జోడిగా బాలీవుడ్ హీరోయిన్ నటించబోతున్నట్లుగా తెలుస్తుంది. ఆమె మరెవరో కాదు ప్రస్తుతం రాంచరణ్ తో గేమ్ ఛేంజర్ లో నటిస్తున్న కీయరా అద్వానీ అని తెలుస్తుంది. ఈ బ్యూటీ ఇదివరకే తెలుగులో మహేష్ బాబుతో భరత్ అనే నేను, రామ్ చరణ్ తో వినయ విధేయ రామ.. సినిమాలలో నటించింది. ఇక ఇప్పుడు రామ్ చరణ్ శంకర్ కాంబినేషన్లో రూపొందుతున్న గేమ్ ఛేంజర్ చేస్తోంది. వీటితోపాటు మరో తెలుగు సినిమాకు కూడా త్వరలో గ్రీన్ సిగ్నల్ ఇవ్వబోతోంది. ఇక జూనియర్ ఎన్టీఆర్ కు జోడిగా వార్ 2 సినిమాలో కూడా కనిపించబోతున్నట్లు సమాచారం. ఇకపై కీయరాతో పాటు ఎన్టీఆర్ కూడా డిసెంబర్లో రెగ్యులర్ షూటింగ్లో పాల్గొనే అవకాశం ఉందట. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా కూడా రెండు భాగాలుగా రాబోతుంది. ఇక అందులో హీరోయిన్ గా జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీ ఖాన్ పవర్ఫుల్ విలన్ గా దేవరలో కనిపించబోతున్నాడు. రీసెంట్గా గోవాలో కీలకమైన షెడ్యూల్ కు పూర్తి చేసుకున్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ ను వీలైనంత త్వరగా పూర్తిచేసి ఫిబ్రవరిలో రెగ్యులర్ ప్రమోషన్స్ స్టార్ట్ చేయబోతున్నారు. దేవర సినిమాను గ్రాండ్ గా ఏప్రిల్ మొదటి వారంలోనే విడుదల చేయబోతున్నారు.

# యాక్షన్ ఎపిసోడ్‌తో సరిపోదా శనివారం



నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో రెండో సినిమాగా వస్తున్న 'సరిపోదా శనివారం' గత నెలలో గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. నానిని యాక్షన్ అవతార్‌లో ప్రజెంట్ చేసిన యూనిక్ అడ్రినలిన్ రష్ తో కూడిన అన్‌చైన్డ్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్ తో హ్యూజ్ కాన్వాస్‌తో ఈ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈరోజు హైదరాబాద్‌లో యాక్షన్ ఎపిసోడ్‌తో ప్రారంభమైంది. రామ్‌లక్ష్మణ్ మాస్టర్లు ఈ హైవోల్టేజ్ ఎపిసోడ్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్‌తో పాటు కొన్ని టాకీ పార్ట్‌లను కూడా చిత్రీకరించనున్నారు. నానితో పాటు సినిమాలోని ప్రధాన ఆర్టిస్టులు షూటింగ్‌లో భాగం కానున్నారు. నాని రగ్గడ్ లుక్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు.

# పిండం ఒక్కరే కూర్చొని ఈ సినిమా చూడలేరు : చిత్ర బృందం



సినిమా చిత్రీకరణ ఎలా జరిగిందో తెలుసుకోవాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో ఉంటుంది. ముఖ్యంగా విభిన్న కథాంశంతో రూపొందే చిత్రాల పట్ల ఈ ఆసక్తి ప్రేక్షకుల్లో మరింత ఎక్కువ ఉంటుంది. అప్పట్లో మేకింగ్ వీడియో విడుదల చేసే ట్రెండ్ చిత్ర పరిశ్రమలో ఉండేది. కానీ కొన్నేళ్లుగా ఈ ట్రెండ్ తగ్గుతూ వచ్చింది. ఈమధ్య చిత్ర బృందాలు మేకింగ్ వీడియోలు విడుదల చేయడంలేదు. అయితే ఇప్పుడు 'పిండం' చిత్ర బృందం ఓ కొత్త ట్రెండ్ కి శ్రీకారం చుట్టింది. పిండం కథ ఎలా ఉండబోతుంది, చిత్రీకరణ ఎలా సాగింది అనే విషయాలను తెలుపుతూ 'బిహైండ్ ది సీన్స్' పేరుతో ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ప్రముఖ హీరో శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటిస్తున్న చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. దీపావళి కానుకగా చిత్ర బృందం ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసింది. నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ కలిసి సినిమా ఎలా ఉండబోతుంది, చిత్రీకరణ ఎలా సాగింది అని వివరించడం ఆకట్టుకుంది. వీడియోలో మేకింగ్ కి సంబంధించిన విజువల్స్ కూడా చూపించారు. దర్శకుడు సాయికిరణ్ దైదా మాట్లాడుతూ, "ఒక నిజ జీవిత ఘటనను తీసుకొని నేను, నా సహ రచయిత కవి సిద్ధార్థ గారు కలిసి అద్భుతమైన కథగా మలిచాము. నేను దెయ్యాలు గురించి చెప్తే భయపడే మనిషిని కాదు కానీ, ఈ కథ నన్ను కొంచెం భయపెట్టింది. చిత్రీకరణ సమయంలో మాకు కొన్ని వింత అనుభవాలు ఎదురయ్యాయి. సినిమా కోసం ఒక పాపను ఎంపిక చేస్తే వాళ్ళ అమ్మ చనిపోవడం, లైట్ మ్యాన్ కింద పడటం సహా పలు సంఘటనలు జరిగాయి. అవన్నీ గుర్తొచ్చి ఒక్కోసారి రాత్రిళ్ళు నిద్ర కూడా పట్టేది కాదు. ఒకసారి అమావాస్య అని తెలియకుండా అర్ధరాత్రి షూట్ ప్లాన్ చేశాం. షూట్ చేస్తుండగా అమావాస్య అని తెలిసి, అప్పటివరకు జరిగిన ఘటనల దృష్ట్యా అందరం బొట్లు పెట్టుకొని షూట్ చేశాం. ఈ సినిమాలో ఉన్నన్ని హారర్ బ్లాక్స్ మరే సినిమాలో ఉండవు. ఖచ్చితంగా భయపడతారు. ఒక్కరే కూర్చొని ఈ సినిమా చూడలేరు" అన్నారు.



## 24న వరల్డ్ వైడ్‌గా సౌండ్ పార్టీ


ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం 1గా రూపొందిన చిత్రం `సౌండ్ పార్టీ`. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఈ చిత్రం టీజర్, పాటలు ఇప్పటికే విడుదలై టాలీవుడ్ లో గట్టిగానే సౌండ్ చేస్తున్నాయి. ఇప్పటికే సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తించిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ అధినేత రవి పోలిశెట్టి మాట్లాడుతూ...``ఇప్పటికే విడుదలైన మా `సౌండ్ పార్టీ` చిత్రం టీజర్ , సాంగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేశాయి. బిజినెస్ పరంగా కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. టీజర్ లోని డైలాగ్స్ , వీజే సన్ని , శివన్నారాయణ కెమిస్ట్రీ బాగా కుదిరిందంటున్నారు. ప్రజంట్ ఆడియన్స్ ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రాలను బాగా ఆదరిస్తున్నారు.. అదే తరహాలో తెరకెక్కిన మా చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారన్న నమ్మకంతో ఉన్నాం. వరల్డ్ వైడ్ గా ఈ నెల 24న గ్రాండ్ గా సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నాం`` అన్నారు. సమర్పకుడు జయ శంకర్ మాట్లాడుతూ...``పాటలు, టీజర్ సినిమాను ఇప్పటికే పబ్లిక్ లోకి తీసుకెళ్లాయి. సినిమా అంతా పూర్తయింది. దర్శకుడు సంజయ్ శేరికి ఏ నమ్మకంతో అయితే సినిమా ఇచ్చామో దాన్ని నిలబెట్టుకున్నాడు. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తీశాడు. ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారని నమ్ముతున్నాం`` అన్నారు. దర్శకుడు సంజయ్ శేరి మాట్లాడుతూ...``నిర్మాతలు ఇచ్చిన ఫ్రీడంతో సమర్పకులు జయ శంకర్ సపోర్ట్ తో సినిమాను అనుకున్న విధంగా తీయగలిగాను. ఇటీవల సినిమా చూసి యూనిట్ అంతా హ్యాపీగా ఫీలయ్యాం. మా చిత్రానికి పని చేసిన నటీనటులు, టెక్నీషియన్స్ ఇచ్చిన సపోర్ట్ వల్లే ఒక మంచి సినిమా చేయగలిగా. ఇప్పటికే టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 24న వస్తోన్న సినిమాకు కూడా అదే రెస్పాన్స్ వస్తుందన్న నమ్మకం ఉందన్నారు.

# అల్లు అర్జున్ ఓకే చెప్పాక 'మంగళవారం'పై కాన్ఫిడెన్స్ వచ్చింది



**..నిర్మాతలు స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ**

'మంగళవారం' సినిమాతో ప్రముఖ పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్ కుమార్తె స్వాతి రెడ్డి గునుపాటి నిర్మాతగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు అజయ్ భూపతికి చెందిన 'ఏ' క్రియేటివ్ వర్క్స్ సంస్థతో కలిసి ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై ఎం. సురేష్ వర్మతో కలిసి చిత్రాన్ని నిర్మించారు. పాయల్ రాజ్ పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ఈ సినిమా నవంబర్ 17న ఐదు భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాతలు స్వాతి, సురేష్ వర్మ మీడియాతో మాట్లాడారు. స్వాతి రెడ్డి గునుపాటి ఇండస్ట్రీలోకి రావడం ఆలస్యం అయ్యిందని అనుకోను. ఇంతకు మించి పర్ఫెక్ట్ టైమింగ్ మాకు కుదిరేది కాదేమో!? నాకు చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి. ఎందుకంటే... ఇంత మంది ఓ సినిమా ఎలా చేస్తారని నాలో క్యూరియాసిటీ ఉంది. ఓ ఐడియాను ఎంతో మంది నమ్మి కష్టపడతారు. మాటీవీలో చేరినప్పుడు సురేష్ వర్మ గారిని ఎన్నో సందేహాలకు సమాధానాలు తెలుసుకున్నా. మాటీవీలో ఉండగా సినిమా ప్రొడ్యూస్ చేయాలని ఉందని ఆయనతో చెప్పాను. ఆయనకూ సినిమా ప్రొడ్యూస్ చేయాలని ఉందని చెప్పారు. ఇండస్ట్రీలో ఆయన నా కంటే సీనియర్. చేస్తే కలిసే చేయాలనుకున్నాం. నేను లేకుండా ఆయన చేయలేదు. ఆయన లేకుండా నేను సినిమా చేయలేదు. మేం అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది. సురేష్ వర్మ 'మంగళవారం' కంటే ముందు రెండు మూడు కథలు విన్నామంతే! 'ఆర్ఎక్స్ 100' టైంలో అజయ్ భూపతి 'మంగళవారం' కథ నాకు చెప్పారు. ఎగ్జైట్ చేసిన కథ ఇది. అజయ్ ఏమో తన సొంత సంస్థలో చేయాలని అనుకున్నాడు. ఆ మధ్యలో నేను కూడా కొందరు నిర్మాతలకు అజయ్ దగ్గర మంచి కథ ఉందని చెప్పా. స్వాతి గారికి అజయ్ దగ్గర కథ గురించి చెబితే... 'విందాం! రమ్మనండి' అని అడిగా. నేను అప్పటికి 80 పర్సెంట్ అనుకున్నా. నాలో కాన్ఫిడెన్స్ ఉంది. అయితే అల్లు అర్జున్ వల్ల సినిమా చేయాలనే ధైర్యం వచ్చింది. 'ఎందుకు కలగా వదిలేయాలి. నువ్వు ట్రై చెయ్. చేసినప్పుడు నీతో ఎవరైనా పార్ట్‌నర్ ఉంటే బావుంటుంది' అని చెప్పాడు. సురేష్ వర్మకి కూడా సేమ్ డ్రీమ్ ఉండటంతో ఇద్దరం కలిసి ఫిల్మ్ ప్రొడక్షన్ స్టార్ట్ చేశాం. బన్నీతో నా బాండింగ్ చాలా ఏళ్ళ క్రితమే. 'మా టీవీ' కంటే ముందు నుంచి మేం ఫ్రెండ్స్. మా ఫ్యామిలీస్ మధ్య బాండింగ్ ఉంది. మేం కూడా ఫ్రెండ్స్ అయ్యాం. ఒక ఫన్నీ స్టోరీ ఏంటంటే... నేను కాలేజీలో ఉన్నప్పుడు 'అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రావాలి' అని మా హెచ్ఓడి కండిషన్ పెట్టారు. నాన్నను రిక్వెస్ట్ చేశా. అరవింద్ అంకుల్ గారికి చెప్పమని అడిగా. ఆ టైంలో బెంగళూరు మా కాలేజీలో ఫెస్ట్ కి బన్నీ వచ్చారు. అప్పటి నుంచి మేం చాలా క్లోజ్ అయ్యాం.



## యానిమల్ నుంచి 'నాన్న నువ్ నా ప్రాణం' పాట

రణ్‌బీర్ కపూర్, సందీప్ రెడ్డి వంగా మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'యానిమల్' చార్ట్ బస్టర్ ఆల్బమ్ తో సెన్సేషన్ సృష్టించింది. మ్యూజిక్ కీలక పాత్ర పోషించనున్న ఈ చిత్రంలోని ఇప్పటికే విడుదలైన "అమ్మాయి", "నే వేరే " పాటలు నేషనల్ వైడ్ గా ట్రెండ్ అవుతూ ప్రశంసలు అందుకున్నాయి. తాజాగా మేకర్స్ ఈ యానిమల్ నుంచి "నాన్న నువ్ నా ప్రాణం" పాటని విడుదల చేశారు. రణ్‌బీర్, అనిల్ కపూర్ పాత్రల మధ్య చిత్రీకరించిన ఎమోషనల్ బాండింగ్ ఈ పాట అద్భుతంగా మనసుని హత్తుకునేలా చూపించింది. టీజర్ తండ్రికొడుకుల అనుబంధం యొక్క సంక్లిష్టతను సూచిస్తే.. ఈ పాట వారి పాత్రల డైనమిక్స్ ని మరింత ఇంటెన్స్ గా చూపించింది.